# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక


వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 211 | ఆదివారం 22 –12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in


## అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

- గత ప్రభుత్వం రూ.6.40 లక్షల కోట్లు అప్పు చేసిందన్న రేవంత్ రెడ్డి
- సీఎం గోబెల్స్ ను మించిపోయారన్న హరీశ్ రావు
- తాము చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లే అని స్పష్టీకరణ

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో రూ.6.40 లక్షల కోట్ల అప్పులు చేశారని శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. అప్పులు చేసి కూడా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని అంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే మేం అప్పులు చేయాల్సి వస్తోందని బీఆర్ఎస్ పై ధ్వజమెత్తారు.
ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి గోబెల్స్ ను మించిపోయాడని అన్నారు. "కాంగ్రెస్ మంత్రులు ఒక్కరూ సరైన మాట మాట్లాడరు... జూపల్లి రూ.8 లక్షల కోట్లు అంటాడు, ముఖ్యమంత్రేమో రూ.6 లక్షల కోట్లు అంటాడు... ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రేమో ఒకరోజు రూ.7.11 లక్షల కోట్లు అంటారు, మరుసటి రోజు అసెంబ్లీకి వచ్చి రూ.6.70 లక్షల కోట్లు అంటారు... అసలు కథ ఏంటంటే... ఆ అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే. ఇదే మాట



నిన్న నేను అసెంబ్లీలో కూడా చెప్పాను. అప్పు ఉన్నది రూ.4.17 లక్షల కోట్లే... ఇది తప్పు అయితే, ఎలా తప్పో చెప్పండి అని నిలదీస్తే... డిప్యూటీ సీఎం నోరు విప్పకుండా తలదించుకుని సభ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు కూడా అప్పు మీద చర్చించడానికి నేను రెడీ" అంటూ కాంగ్రెస్ సర్కారుకు సవాల్ విసిరారు.

మిగతా 2లో

## వ్యవసాయ భూములకే రైతు బంధు

ఆర్థిక పరిస్థితిని దివాళా తీయించిన బీఆర్ఎస్ పార్టీ. తామను ఆరు గ్యారెంటీల అమలు చేయలేదని అడిగే హక్కు లేదన్నారు. ఇన్ని అప్పులు ఉన్నప్పటికీ ఆరు గ్యారంటీలు అములుకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రుణ మాఫీని విజయవంతంగా అమలు చేశామన్నారు. తాము కూడా అప్పులు చేస్తున్నామని. అయితే.. వాటిని అభివృద్ధి కార్యక్రమాలకేవిని యోగిస్తున్నాం అన్నారు. పిల్లలకు సరైన తిండిపెట్టకపోవడం కూడా గత ప్రభుత్వ ఘనతే అని అన్నారు.

- రాళ్లకు,రప్పలకు, కొండలకు గుట్టలకు రైతు బంధు కట్
- ఆరు గ్యారెంటీల ఆలస్యం పాపం బిఆర్ఎస్
- అప్పులతో ఖజానా ఇచ్చింది గత ప్రభుత్వం
- వచ్చే నిధులన్నీ మిత్తిలకే సరిపోతున్నాయి
- అందుకే ఆరు గ్యారంటీల అములులో లేట్ అవుతోంది.
- ఆర్థిక ఇబ్బందుల్లో కూడా రుణ మాఫీ చేశాం.
- ఉచిత బస్సు, విద్యుత్, గ్యాస్ పథకాలను అమలు చేస్తున్నాం
- రాష్ట్రాన్ని దివాళా తీయించింది బిఆర్ఎస్..
- వ్యవసాయం చేస్తేనే సాయం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన



హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

హాస్టళ్ల బిల్లులన్నీ జకాయిపెట్టడంతో గురుకులాల్లో ఇబ్బందులు కలుగు న్నాయన్నారు. దీని బాధ్యత కూడా బీఆర్ఎఎస్ దేనని చెప్పారు.
వ్యవసాయం చేస్తేనే సాయం..వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధివిధానాలు ఖరారు చేసేప నిలో ఉన్నామని, సంక్రాంతి తర్వాత రైతు భ రోసా సాయం రైతుల ఖాతాల్లో ఐను చేస్తామని స్పష్టం చేశారు. నేడు సభ్యుల అభిప్రాయాలతో రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేయాలి అనుకున్నామని తెలిపారు. వ్యవసాయం చేసుకునే వారికి పెట్టుబడి సహాయం అని కేసీఆర్ ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసిందని గుర్తుచేశారు. అయితే.. బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలకు పోవడంతో అనర్హులకు ఆయాచిత లబ్ధి జరిగిందన్నారు. దీని కారణంగా అనర్హులైన వారికి 722,606 కోట్లు సాగు చేయని భూములకు రైతుబంధు అందిందన్నారు. లే అవుట్లకు రాజీవ్ రహదారి, శ్రీశైలం హైవే, క్రషర్లు, మైనింగ్ భూములకు కూడా రైతు బందు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు కూడా అదేవిధంగా తాము చేయాలా అని రేవంత్ శ్నించారు.
నకిలీ పాస్ పుస్తకాలతో రైతుబంధు...
కేసీఆర్ ప్రభుత్వంలో నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతుబంధు తీసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వ పెద్దల అనుచరులమని, బంధువు లమని వేల కోట్లు కొల్లగొట్టారన్నారు. 80వేలపుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారనుకున్నామని, ఈసారి

మిగతా 2లో

## ఏ కేసులకు భయపడం.. ఈడీకి, మోడీకి ఎవ్వరికీ భయపడం

- శాసన సభ చరిత్రలో ఎప్పుడు చెప్పని విధంగా అబద్ధాలు చెప్పారు
- రైతుబంధు డబ్బులు ఎగ్గొట్టారు ,సీఎం చెప్పేవన్ని అబద్ధాలు
- రైతు ఆత్మహత్యలపైనా ఈ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది
- రైతుబంధు మొదలయ్యాక రైతుల ఆత్మహత్యలు తగ్గాయి :కేటీఆర్.

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

అసెంబ్లీ సమావేశాల అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడారు. శాసన సభ చరిత్రలో ఎప్పుడు చెప్పని విధంగా అబద్ధాలు చెప్పారని కేటీఆర్ ఆరోపించారు. రైతుబంధు డబ్బులు ఎగ్గొట్టారు.. రైతుబంధు దుర్వినియోగం అయ్యిందని ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. పత్తి రైతులు ఎనిమిది నెలలు పంట పండిస్తారు.. పత్తి రైతులకు రెండో విడత రైతుబంధు ఇవ్వరా? అని ప్రశ్నించారు. పత్తి రైతులు, కంది రైతులు మోసపోకండి.. రైతు ఆత్మహత్యలపైనా ఈ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. రైతుబంధు మొదలయ్యాక రైతుల ఆత్మహత్యలు తగ్గాయని కేటీఆర్ తెలిపారు.
రైతు బంధు ఎగ్గొట్టేందుకే క్యాబినెట్ సబ్ కమిటీ అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో వాళ్ళ డొల్లతనం బయట పడింది.. సీఎం 100 శాతం రుణమాఫీ అయింది అంటే.. వాళ్ళ ఎమ్మెల్యేలే 70 శాతం అని చెప్తున్నారన్నారు. ఏ గ్రామంలో కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదని కేటీఆర్ తెలిపారు. రుణమాఫీ చేయలేదు.. రైతు బంధు ఇవ్వలేదు అని తాము అడిగితే సీఎంకు కోపం వచ్చిందన్నారు. ప్రభుత్వం కాకి లెక్కలు తాము నమ్మడం లేదని కేటీఆర్ అన్నారు. రూ.26,775 కోట్లు రైతు భరోసా రైతులకు భాకీ



మిగతా 2లో



## భూభారతి బిల్లుపై ఎమ్మెల్సీ కవిత సంచలన కామెంట్స్..

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి తర్వాత భూ మోసాలు పోయాయని అన్నారు. ప్రజలు

మిగతా 2లో




## హైడ్రాకు అండగా న్యాయ నిపుణులు..

- న్యాయ సలహాలు అందిస్తామని వెల్లడి
- న్యాయ నిపుణులతో హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం
- చెరువుల పరిరక్షణ, పునరుజ్జీవానికి కృషి చేస్తున్న హైడ్రాకు న్యాయ సలహాలు అందించడానికి..,
- ఎప్పుడూ అందుబాటులో ఉంటాం- న్యాయ నిపుణులు
- ప్రభుత్వ స్థలాలతో పాటు రహదారులు, పార్కులు కబ్జా కాకుండా..,
- కాపాడుతున్న హైడ్రాకు అభినందనలు తెలిపిన న్యాయ నిపుణుల బృందం.

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూములను కాపాడడంలో తలెత్తుతున్న ఇబ్బందులు, న్యాయపరమైన అంశాలలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై న్యాయ నిపుణులతో హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెరువుల పరిరక్షణ, పునరుజ్జీవానికి కృషి చేస్తున్న హైడ్రాకు న్యాయ సలహాలు అందించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని న్యాయ నిపుణులు తెలిపారు. మరోవైపు.. ప్రభుత్వ స్థలాలతో పాటు రహదారులు, పార్కులు కబ్జా కాకుండా కాపాడుతున్న హైడ్రాను న్యాయ నిపుణులు అభినందించారు. చెరువులను పునరుద్ధరించడం, వరద కాలువలను సజీవంగా ఉంచడంతోనే నగరానికి వరద

మిగతా 2లో

## బాధితులను పట్టించుకోకుండా హీరోకు పరామర్శలా ?

- సినీ ప్రముఖులపై సీఎం రేవంత్ అసహనం
- అల్లు అర్జున్ కు ఏమైంది.. చేతులు, కాళ్లుపోయాయా?
- అనుమతి ఇవ్వకపోయినా షో అవసరమా?
- చనిపోయినా కుటుంబాన్ని పరామర్శించారా..?
- మరణానికి కారణమైన వారిపై కేసులు పెట్టొద్దా...?
- సినిమా వాళ్లకు ప్రత్యేకచట్టాలు ఉన్నాయా.?
- సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మాట్లాడిన ఆయన ఓ సినీనటుడిని అరెస్ట్ చేస్తే ఇంత రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఘటనలో అల్లు అర్జున్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని సీఎం స్పష్టం చేశారు. సంధ్య థియేటర్‌కు హీరో వస్తున్నాడని థియేటర్ యాజమాన్యం దరఖాస్తు చేసుకుంటే పోలీసులు దానికి అనుమతి ఇవ్వలేదన్నారు. థియేటర్‌కు ఒక్కటే దారి ఉంది కాబట్టి హీరో హీరోయిన్ రావద్దని పోలీసులు చెప్పినట్లు వెల్లడించారు. హీరో కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే సరిపోయేది కానీ రోడ్ షో చేసుకుంటూ వచ్చాడని దానికి కారణంగా వేలాదిమంది వచ్చారని అన్నారు. ఆ కారణంగానే తొక్కిసలాట జరిగిందన్నారు. మరోవైపు హీరో వెంట వచ్చిన బౌన్సర్లు ప్రజలను నెట్టివేయడంతో ఆ తొక్కిసలాట మరింత ఎక్కువైందని స్పష్టం చేశారు. తొక్కిసలాటలో కన్నబిడ్డను పట్టుకునే ప్రయత్నంలో రేవతి చనిపోయిందన్నారు. ఆమె కొడుకు చావు బతుకుల మధ్య ఉన్నాడన్నారు.
చనిపోయిన సమయంలో కూడా రేవతి తన కొడుకు చేయి పట్టుకునే ఉందన్నారు. ఈ ఘటన జరిగిన సమయంలో హీరో సినిమాహాల్లోనే ఉన్నాడని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ విషయంలో హీరోను వెళ్లిపోవాలని చెప్పినా వినిపించుకోలేదన్నారు. ఏసీపీకి కోపం వచ్చి థియేటర్ యాజమాన్యాన్ని హెచ్చరిస్తే పోలీసులు వెళ్లి సినిమా హీరోని థియేటర్ నుంచి పంపించి వేశారన్నారు. థియేటర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా హీరో రోడ్ షో చేశారన్నారు. ఓ వైపు చనిపోయారని చెప్పినా అలాంటి వ్యవహారం ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.హీరోని స్టేషన్ కి తీసుకువెళ్లాక కొన్ని రాజకీయ పార్టీల నేతలు తనపై ఎంతో నీచంగా పోస్టులు పెట్టారని అన్నారు. రేవతి చనిపోతే 11 రోజుల వరకు ఎవరూ పరామర్శకు వెళ్లలేదు. ఆమె కొడుకు బ్రెయిన్ డెడ్ అయితే పట్టించుకోలేదు.. ఇదా మానవత్వం అంటూ ప్రశ్నించారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఆయన నాపైన అడ్డగోలుగా ట్వీట్ చేశాడంటూ ఫైర్ అయ్యారు. పుష్ప 2 సినిమాకు స్పెషల్ షో అనుమతి ఇచ్చింది తానేనని సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే అనుమతి ఇచ్చామన్నారు. హీరో బయటకు వచ్చాక సినిమా వాళ్ళందరూ అతని ఇంటికి క్యూ



కట్టారు కానీ తల్లి చనిపోయి ఆసుపత్రిలో కోమాలో ఉన్న వారిని సినీ ప్రముఖులు పరామర్శించారా..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అల్లు అర్జున్ కాలు పోయిందా... కన్ను పోయిందా... దేనికి పరామర్శలు..? అంటూ ముఖ్యమంత్రి దుయ్యబట్టారు.

## నాపై తప్పుడు ప్రచారం ..

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తొక్కిసలాట ప్రమాదవశాత్తూ జరిగిందని దీనికి మనస్ఫూర్తిగా రేవతి కుటుంబ సభ్యులకు సారీ చెబుతున్నానని అల్లు అర్జున్ అన్నారు. ఆసుపత్రిలో శ్రీతేజ్ కోలుకుంటున్నాడని .. ఇన్ని టెన్షన్స్ మధ్యలో అదొక్కటే ఆనందాన్ని ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్లుగా నన్ను చూస్తున్నారని.. ఎప్పుడైనా ఇలా చేశానా, ఏమైనా అన్నానా అని అల్లు అర్జున్ ప్రశ్నించారు. జరిగిన దానిలో ప్రత్యక్షంగా నా ప్రేమయం లేదని కానీ నేనున్న ప్రదేశంలో జరిగింది కాబట్టి దానికి క్షమాపణలు చెబుతున్నానని బన్నీ తెలిపారు. తెలుగువాళ్ల పేరు ప్రఖ్యాతులను ఎక్కడో నిలబెడదామని మూడేళ్లు కష్టపడి చేశానని అలాంటిది నా వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్నారని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.



సంధ్య థియేటర్‌కి వెళ్లేసరికి పోలీసులే మొత్తం క్లియర్ చేస్తున్నారని.. వాళ్ల డైరెక్షన్‌లోనే నేను నడుచుకున్నానని ఆయన

మిగతా 2లో



# వ్యవసాయ భూములకే రైతు బంధు

మొదటి పేజీ తరువాయి

కూడా తాము నిరాశ చెందామన్నారు. కొండలు, గుట్టలు, లే అవుట్లకు కూడా రైతు భరోసా ఇవ్వాలా అని ప్రశ్నించారు.. మమ్మల్ని ఆదర్శంగా తీసుకుని రైతు భరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ అంటున్నదని మండిపడ్డారు... మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటే తాము ఇక్కడ ఉండేవారం కాదన్నారు.. మీరు ఇప్పటికే 2023లో ఓడిపోయారని, ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లో డిపాజిట్లు పోయాయని సీఎం గుర్తు చేశారు. ఇక ముందు దిచ్చుకుపోతారని బీఆర్ఎస్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అసలైన వ్యవసాయదారులే మారు. ఆదర్శం అని సీఎం రేవంత్ అన్నారు.

# ఏ కేసులకు భయపడం.. ఈడీకి, మోడీకి ఎవ్వరికీ భయపడం

మొదటి పేజీ తరువాయి



ఉన్నారు.. రైతు బంధుకు రాంరాం చెప్పే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలసి కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పండని కోరారు.

మరోవైపు.. అసెంబ్లీలో కేసీఆర్ గురించి చాలా చిల్లర మాటలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మరని తెలిపారు. 6 గ్యారంటీలు ఇవ్వని కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి అడగండని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా తీసుకున్న కార్యక్రమాల పట్ల భయపడుతున్నారన్నారు. మరోవైపు.. తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడనని అన్నారు. ఈడీకి భయపడం.. మోడీకి భయపడమని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా వెనుకడుగు వేయమని కేటీఆర్ పేర్కొన్నారు. తమకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని చెప్పారు.

# నాపై తప్పుడు ప్రచారం ..

మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. నన్ను ఒక్కసారి చూస్తే కానీ జనం తప్పుకోరని పోలీసులు కూడా రిక్వెస్ట్ చేస్తారని అందుకే మేం బయటికి వచ్చి ప్రేక్షకులకు అభివాదం చేస్తామని అల్లు అర్జున్ తెలిపారు. వేలమంది నన్ను చూడటానికి వచ్చినప్పుడు నేను లోపల దాక్కోలేనని బన్నీ తేల్చిచెప్పారు. నేనేమీ రోడ్ షో చేయలేదని.. ఏ పోలీస్ ఆఫీసర్ వచ్చి నన్ను కలవలేదని అన్నారు. జనం బాగా వస్తున్నారని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని థియేటర్ యాజమాన్యం, పోలీసులు రిక్వెస్ట్ చేస్తే సినిమా స్టార్ట్ అయిన కాసేపటికే నేను , నా భార్య వెళ్లిపోయామని అల్లు అర్జున్ స్పష్టం చేశారు. తొక్కిసలాట జరిగి ఓ మహిళ చనిపోయారని, ఓ బాబు ప్రాణాపాయంలో ఉన్నాడని తర్వాతి రోజు తనకు తెలిసి షాకయ్యానని ఆయన వెల్లడించారు.వెంటనే బన్నీ వాసుకి ఫోన్ చేసి వెంటనే థియేటర్ దగ్గరికి పంపించానని అల్లు అర్జున్ తెలిపారు. నేను ఆసుపత్రికి వస్తానంటే మీరు రావొద్దని అంత్యక్రియలు ముగిసిన తర్వాత రేవతి కుటుంబ సభ్యులను మీ దగ్గరికి తీసుకొస్తానని బన్నీ వాసు చెప్పాడని అల్లు అర్జున్ వెల్లడించారు. నా మీద కేసు బుక్ కావడంతో బాధిత కుటుంబాన్ని కలవొద్దని నా లీగల్ టీమ్ చెప్పిందని ఆయన తెలిపారు. చావు బతుకుల్లో ఉన్న వేరే హీరో అభిమానులనే వైజాగ్, విజయవాడ వరకు వెళ్లి కలిసి వచ్చానని.. అలాంటిది నా ఫ్యాన్స్ ఇలాంటి పరిస్థితుల్లో ఉంటే వదిలేస్తానా అని అల్లు అర్జున్ ప్రశ్నించారు. తాను ఇంట్లో ఉన్నా ఆ కుటుంబం గురించే ఆలోచిస్తున్నానని.. బాబుకి మంచి మెడికల్ ఫెసిలిటీస్‌తో పాటు కొంత మొత్తం ఫిక్సడ్ డిపాజిట్‌లా వేద్దామని అనుకున్నానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవనే అని ఆయన అన్నారు. ఏం జరిగినా నేను తట్టుకుంటానని కానీ .. నా క్యారెక్టర్‌ను తక్కువ చేయడాన్ని తట్టుకోలేకపోతున్నానని అల్లు అర్జున్ తెలిపారు. 22 ఏళ్లుగా ఎంతో కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవాన్ని ఒక్క రాత్రిలో పోగొట్టారని.. న్యాయపరమైన ఇబ్బందులు తొలగిన తర్వాత అన్ని ప్రశ్నలకు ఆన్సర్ ఇస్తానని బన్నీ స్పష్టం చేశారు. తెలుగోడి సత్తా పెంచాలని చూస్తుంటే లాగెయ్యాలని చూస్తున్నారని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అల్లు అర్జున్ ఎంతటి దుర్మార్గుడంటే.. అసెంబ్లీలో అక్బరుద్దీన్ సంచలనం

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:



అల్లు అర్జున్ రియల్ క్యారెక్టర్ గురించి ఎమెల్యే అక్బరుద్దీన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటన గురించి చెబితే పెద్దగా బాధపడకుండా సినిమా గురించి మాత్రమే సన్నిహితులతో చర్చించిన దుర్మార్గుడంటూ అసెంబ్లీ వేదికగా మండిపడ్డారు. పుష్ప సినిమా రిలీజ్ రోజు సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిందని పక్కనున్న వాళ్లు చెబితే.. 'అయితే మన సినిమా హిట్ అయినట్టే' అంటూ సంతోషం వ్యక్తి చేసినట్లు సన్నిహితుల ద్వారా తనకు తెలిసిందన్నారు.

**తొక్కిసలాట జరిగితే సినిమా హిట్టే..**

ఈ మేరకు అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. 'ఒక సినిమా హీరో ఆదర్శంగా ఉండాలి. కానీ ఇలాంటి పనులు చేస్తాడా. పోలీసులు చెబుతున్న వినకుండా హీరోయిజం చూపించేందుకు వచ్చి రేవతి కుటుంబంలో తీరని శోఖం మిగిల్చారు. బయట మహిళా అభిమాని చనిపోయింది. చిన్న పిల్లవాడు చావు బతుకుల్లో ఉన్నాడని పోలీసులు చెబుతున్నా పట్టించుకోలేదు. తొక్కిసలాట గురించి సమాచారం ఇస్తే.. 'అయితే మన సినిమా హిట్ అయినట్టే' అంటూ సంబరాలు చేసుకున్నాడు. అంతటితో ఆగకుండా వెళ్లిపోవాలని చెప్పినా వినకుండా.. సినిమా మొత్తం చూశాడు. బయటకొచ్చి కార్ రోప్ ఎక్కి చేతు లూపుతూ హంగామా చేశాడు. మానవత్వం లేకుండా వ్యవహరించాడు' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు.

**నీవు మనిషివేనా..**

ఇక సీఎం రేవంత్ మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నటుడు అల్లు అర్జున్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారన్నారు. అతను రోడ్ షో చేయడం వల్లే భారీగా అజాన్ థియేటర్ కు వచ్చారని చెప్పారు. థియేటర్ కి రావొద్దని పోలీసులు చెప్పినా వినలేదు.అల్లు అర్జున్ అసలు మనిషేనా? అసలు ఏం మనిషి ఇతను.. ప్రపంచంలో ఇలాంటి మనుషులు ఉంటారా? డీసీపీ వచ్చి బలవంతంగా అల్లు అర్జున్‌ని కారులో ఎక్కించే వరకు థియేటర్‌లోనే కూర్చున్నాడు. అల్లు అర్జున్ రిటర్న్ వెళ్తుంటే కూడా కారు రూఫ్ టాప్ నుండి బయటకి వచ్చాడంటూ ఫైర్ అయ్యారు. బాధితుల దగ్గరకు వెళ్లాలన్న బాధ్యత అల్లు అర్జున్‌కు లేదా అంటూ తీవ్ర విమర్శలు చేశారు.

# నేను సిఎంగా ఉన్నంత కాలం .. టికెట్ ధరల పెంపు,బెన్ ఫిట్ షోలు ఉండవ్

○ సింఎం రేవంత్ రెడ్డి స్పష్టికరణ

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:



తెలుగు సినిమా ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. ఇటీవల సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం అసెంబ్లీలో ఆయన సుధీర్ఘ ప్రసంగం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.... తెలుగు సినిమా ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. తాను సీఎంగా ఉన్నంత కాలం అనుమతి ఇవ్వబోనని తేల్చి చెప్పారు. తాము అధికారంలో ఉన్నంత కాలం సినిమా వాళ్ల ఆటలు సాగనివ్వనని వార్నింగ్ ఇచ్చారు. సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకోండి.. కానీ మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే మాత్రం ఊరుకోమని తేల్చి చెప్పారు. చట్టం అందరికీ ఒక్కటే అనే విషయం గుర్తుంచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

అంతకు ముందు స్టార్ హీరోల సినిమా విడుదల సమయంలో డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తేనే టికెట్ ధరలు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. 'పుష్ప 2' ప్రీమియర్ నిమిత్తం సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటతో.. ఇకపై తెలంగాణ వ్యాప్తంగా టికెట్ ధరల పెంపుకానీ, బెనిఫిట్ షోలు కానీ ఉండవని స్పష్టం చేశారు. మరి సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంపై సినిమా ఇండస్ట్రీ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాల్సి ఉంది.

ఇంకా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హీరో అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికంగా ప్రవర్తించాయి. పలువురు నాయకులు నాపై అడ్డదిడ్డమైన కామెంట్స్ చేశారు. నీచంగా తిట్టుకుంటూ పోస్టులు పెట్టారు. మంత్రిగా పని చేసిన ఒక వ్యక్తి అడ్డగోలుగా పోస్టులు పెట్టారు. సదరు హీరో భగవత్ స్వరూపుడు అన్నట్లుగా హంగామా చేశారు. ముఖ్యమంత్రిని తిట్టడానికి చాలా నీచమైన భాషను వాడారు. ప్రజల ప్రాణాలు తీస్తుంటే కూడా వాళ్లను ఏం చేయవద్దా? స్టార్స్, ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్‌కు ప్రత్యేక ప్రివిలేజ్ ఉందా? సినిమా వాళ్లు హత్యలు చేసినా విచారణ చేయొద్దంటూ చట్టం చేద్దామా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# భూభారతి బిల్లుపై ఎమ్మెల్సీ కవిత సంచలన కామెంట్స్..

మొదటి పేజీ తరువాయి

వెంటపడి మరి ధరణిని తిరిగి సాధించుకుంటారని తెలిపారు." తెలంగాణ రైతులకు రక్షణ కవచం ధరణి. ఇది వచ్చాక భూమోసాలు పోయాయి. ధరణితో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదు. భూభారతి చట్టం భూహారతి అయ్యేటట్లు కనిపిస్తుంది.

ధరణిలో కుట్రకోణం ఉందని ప్రభుత్వం చెప్పడం దారుణం. తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉంది. అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు భూమి. 17.8 లక్షల ఎకరాలు మాత్రమే వివాదాల్లో ఉంది. గతంలో కౌలుదారులు కేసులు వేస్తే 2025 ఏళ్ల పాటు రైతులు కోర్టుల చుట్టు తిరిగే పరిస్థితి ఉండేది. కాబట్టి అన్ని ఆలోచించి కేసీఆర్ రైతుకు మాత్రమే భూమికి యాజమన్య హక్కు ఉండే విధంగా చేశారు.

ధరణి వల్ల అనేక భూ సమస్యలు పరిష్కారమయ్యాయి. దాదాపు 35749 ఉద్యోగులు 100 రోజుల్లో రెవెన్యూ రికార్డులను ప్రక్షాళణ చేశారు. ఆ తర్వాత భూవివరాలను ధరణిలో ఎక్కించారు.




# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కీలక మలుపు

ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ మద్యం కేసులో మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ ఆరవింద్ కేజ్రీవాల్ ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతులు మంజూరు చేశారు. ఈమేరకు ఎల్జీ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. మనీలాండరింగ్‌తో ముడిపడిన ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈనెల 5న ఎల్జీని అనుమతులు కోరారు. సీఆర్‌పీసీ ప్రకారం.. మనీలాండరింగ్‌కు సంబంధించి ప్రజాప్రతినిధులను విచారించాలంటే ముందస్తు అనుమతులు తప్పనిసరి. అందుకే ఎల్జీని అనుమతులు కోరారు. ఇక, ఇటీవల ఈ కేసులో తనపై విచారణ ప్రక్రియను నిలిపివేయాలని కేజ్రీవాల్ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే.



# గ్రామీణ ప్రాంతాలకు నీళ్లు రావడం లేదని నిరూపిస్తా.. లేకపోతే రాజీనామా చేస్తా': మంత్రి జూపల్లి

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

మిషన్ భగీరథ్ ద్వారా అనుకున్న లక్ష్యాలను గత భారాస ప్రభుత్వం సాధించలేకపోయిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. రైతు భరోసా విధివిధానాలపై కొనసాగిన స్వల్పకాలిక చర్చలో మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై మంత్రి జూపల్లి తీవ్రంగా స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ పథకం, ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ఏం జరిగిందో తెలుసని మంత్రి ఆరోపించారు. రూ.లక్షల కోట్లు అప్పు చేసి కూడా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. మిషన్ భగీరథ ద్వారా 60 నుంచి 70 శాతం గ్రామాలకు తాగునీరు సరఫరా కావడం లేదని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాలకు నీళ్లు రావడం లేదని నిరూపిస్తానని, నిరూపించలేక పోతే.. రాజీనామా చేస్తానని మంత్రి జూపల్లి.. కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీరందించే ప్రాజెక్టులపై గత భారాస ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు మంత్రి జూపల్లి ఆరోపించారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. రూ.వేల కోట్లు ఖర్చు చేసినా కొత్త ఆయకట్టుకు సాగునీరు ఇవ్వలేకపోయారన్నారు. పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేస్తామని చెప్పి.. నీళ్లివ్వలేకపోయారన్నారు. ఆ ప్రాజెక్ట్‌కు ఇంకా రూ.40 నుంచి రూ.50 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు. చాలా ప్రాజెక్టులకు ఇంకా పరిపాలనపరమైన అనుమతులు రాలేదని, భూసేకరణ కూడా పూర్తి కాలేదని మంత్రి జూపల్లి వెల్లడించారు.

# నాలెడ్జ్ సిటీలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:




రాయదుర్గం నాలెడ్జ్ సిటీ సత్వా ఎలిగ్జిర్ భవనం ఐదో అంతస్తులోని డిస్ట్రిక్ట్ 150 బార్ అండ్ రెస్టారెంట్ కిచెన్‌లో శనివారం తెల్లవారుజామున వంట గ్యాస్ లీకై పేలుడు సంభవించింది. శనివారం సెలవు కావడంతో రాత్రి విధుల ఉద్యోగులు ఇళ్లకు వెళ్లిపోవడంతో ప్రమాదం తప్పింది. రంగారెడ్డి జిల్లా డీఎఫ్ఓ ఖాజా కరీముల్లా, రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. 4, 5 అంతస్తుల్లో ఆరా క్లబ్ ఆధ్వర్యంలోని డిస్ట్రిక్ట్ 150 బార్ అండ్ రెస్టారెంట్ ఉంది. శనివారం ఉదయం 5.30కు ఐదో అంతస్తులోని రెస్టారెంట్ కిచెన్‌లో భారీ శబ్దంతో పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. నాలుగో అంతస్తుకు వ్యాపించాయి. మాదాపూర్, వట్టినాగులపల్లి, కూకట్‌పల్లి నుంచి వచ్చిన అగ్నిమాపక శకటాలతో 25మంది సిబ్బంది మంటలు అదుపు చేశారు. పేలుడు జరిగిన కిచెన్ పక్కనున్న సత్వా ఓర్‌వెల్ 2 భవనం రెండు, మూడు అంతస్తులు దెబ్బన్నాయి. రెండో అంతస్తులోని ఇద్దరు ఉద్యోగులు గాయపడ్డారు. ప్రాంతీయ అగ్నిమాక అధికారి హరినాథ్‌రెడ్డి ప్రమాద స్థలిని పరిశీలించారు. ఆదుకున్న బ్రాంటో స్కైలిఫ్ట్: అగ్నిమాపక సిబ్బంది పైకి వెళ్లగా శిథిలాలుదారులకు అడ్డుపడడంతో లోపలికి వెళ్లడం వీలు కాలేదు. బ్రాంటో స్కైలిఫ్ట్‌లో పైకి వెళ్లి మంటలు అదుపు చేశారు.




# హైడ్రాకు అండగా న్యాయ నిపుణులు..

మొదటి పేజీ తరువాయి

ముప్పు తప్పుతుందని నిపుణులు సూచనలు ఇచ్చారు. గొలుసుకట్టు చెరువులు లింకు తెగిపోవడంతో 2 సెంటీ మీటర్లు దాటి వర్షం పడితే నగర రహదారులు, లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణకు సంబంధించి చట్టాలున్నప్పటికీ వాటిని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉందని సభ్యులు తెలిపారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని హైడ్రా తీసుకువచ్చి.. భవిష్యత్ తరాలకు పర్యావరణంతో కూడిన మెరుగైన జీవనాన్ని అందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. చెరువు శిఖం భూముల విషయంలో ప్రైవేటు పట్టాలున్న వారు వ్యవసాయం మాత్రమే చేసుకోవాల్సి ఉంది.. మరే ఇతర హక్కులు ఉండవని స్పష్టం చేశారు. చెరువుల మధ్య నుంచి పలు చోట్ల రహదారులు నిర్మించారని.. అయితే ఇరువైపులా నీటికి అడ్డు లేకుండా పై వంతెనలు కడితే బాగుంటుందని సభ్యులు సూచించారు.చెరువుల బఫర్ జోన్లలో మట్టితో నింపేసి.. వారి స్థలం ముంపు ప్రాంతంలో లేదని చూపించే ప్రయత్నాలను ఎన్ఆర్ఎస్ఏ, సర్వే ఆఫ్ ఇండియా, గ్రామీణ మ్యాప్‌ల ద్వారా నివారించవచ్చు అని తెలిపారు. చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అనుమతి లేని లే ఔట్లలోని ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేని వ్యవస్థ రావాలని సూచించారు. అలాగే మాస్టర్ ప్లాన్‌లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు దుర్వినియోగం అయితే నేరుగా చర్యలు తీసుకోవచ్చునన్నారు. హెచ్ఎండీఏ పరిధిలోకి గ్రామాలు చేరినప్పుడు గ్రామపంచాయతీ లే ఔట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లవని స్పష్టం చేశారు. లే ఔట్లలో 30 శాతం భూమిని ప్రజావసరాల కోసం కేటాయించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. భూ వినియోగానికి సంబంధించిన సవరణలు ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయన్నారు. అనుమతి పొందిన లే ఔట్‌ను అతిక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టం ప్రకారం కూల్చివేయవచ్చని వర్క్‌షాప్ నొక్కి చెప్పింది. ఈ సదస్సులో హైకోర్టు సీనియర్ న్యాయవాది రేసు మహేందర్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, వివిధ శాఖలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు.



# పంబా ఆరాట్టు మహోత్సవం

భువనగిరి ,తెలంగాణ ముచ్చట్లు:

భువనగిరి పట్టణంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ 19వ పూజ మహోత్సవాల్లో భాగంగా శనివారం పంబా ఆరాట్టు మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎం. హనుమంతరావు, మున్సిపల్ ఛైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని స్థానిక హనుమాన్ మోడల్ నుంచి లక్ష్మీ నారాయణ మందిరం వరకు తీసుకువచ్చారు.

పట్టణ శివారులోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ 19వ వార్షికోత్సవంలో భాగంగా పంబా ఆరాట్టు ఊరేగింపు శనివారం కనుల పండుగ సాగింది. స్థానిక హనుమాన్ వాడ నుంచి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల మీదుగా పెద్ద చెరువు వద్ద అయ్యప్ప స్వామికి అఖండ నవాభిషేకాలతో ముగిసింది. అశ్వవాహనంపై స్వామివారిని ఊరేగించారు. మహిళల కోలాటాలు, భజనలు, దేవతామూర్తుల వేషధారణలతో ఊరేగింపు సాగింది. కలెక్టర్ ఎం. హనుమంతరావు, మున్సిపల్ ఛైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు ఊరేగింపును ప్రారంభించారు. చెరువులో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి స్వామి వారిని అభిషేకించారు. పూజారులు వెంకటేశ్వర శర్మ, నరేంద్ర శర్మ, కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఊరేగింపులు జరిగాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ అయిత రాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంసుందర్, సభ్యులు చందా మహేందర్ గుప్తా బెల్దే వెంకటేష్, మంచాల ప్రభాకర్, పసుపు నూరి నాగభూషణం, చీకటిమల రాములు, పాలకుర్తి వేణుమాధవ్, ఉపేందర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రైతు భరోసాపై చర్చ..
# కేటీఆర్ మాటలపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ అసెంబ్లీలో రైతు భరోసా అంశం హీటెక్కింది. కేటీఆర్‌మంత్రి కోమటిరెడ్డి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. పదేళ్లలో తామే అంతా చేశామని చెప్పడంపై మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. నల్గొండ జిల్లాలో కొత్త ఆయకట్టుకు ఒక్క ఎకరాకు నిధులు ఇచ్చినట్టు రుజువు చేస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు.

శనివారం తెలంగాణ అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ జరిగింది. దీనిపై సాగు చేయని భూములకు గత ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చి నిధులను దుర్వినియోగం చేసిందన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. సాగు చేసిన భూములకు మాత్రమే రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామన్నారు. దీనికి సంబంధించి సంక్రాంతికి విధివిధానాలు పూర్తి చేసి, నిధులు విడుదల చేస్తామని ప్రకటించారు. మంత్రుల ప్రకటనపై బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడారు.

=పదేపదే హిస్టరీ గురించి చెప్పడంపై కాంగ్రెస్ సభ్యులు అడ్డుపడ్డారు. చివరకు స్పీకర్ జోక్యంతో





చర్చ మళ్లీ మొదలైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో పిలవడం సరికాదని కేటీఆర్‌కు సూచన చేశారు స్పీకర్. తానేమీ తిట్టలేదంటూ మళ్లీ కేటీఆర్ అన్నారు. ఆ తర్వాత చర్చ మొదలైంది.24 గంటల ఉచిత విద్యుత్ అందించామని పదేపదే కేటీఆర్ చెప్పడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రియాక్ట్ అయ్యారు. సభను తప్పదోవ పట్టించడం సరికాదన్నారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉచిత విద్యుత్ గురించి అమెరికాలో మాట్లాడడంపై రాద్ధాంతం చేశారన్నారు. మరుసటి రోజు తాను ఓ రోజు సబ్‌స్టేషన్‌కు వెళ్లి ఆపరేటర్ నుంచి వివరాలు సేకరించానన్నారు.బీఆర్ఎస్ హయాంలో రోజుకు 10 లేదా 11 గంటలు మాత్రమే విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు మంత్రి కోమటిరెడ్డి. దీనికి సంబంధించిన రికార్డు ఉందన్నారు. 50 ఏళ్లలో నాగార్జున సాగర్, శ్రీశైలం, నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.పదేళ్లలో నీళ్లు, నిధులు ఎక్కడంటూ ఎదురుదాడికి దిగారు. రేపో మాపో మేడిగడ్డ కూలిపోతుందని రిపోర్టు ఇచ్చారని, పదేళ్లలో మీరు ఏం చేశారని మండిపడ్డారు. సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో స్పీకర్ జోక్యం చేసుకున్నారు. ఈలోగా కేటీఆర్ మాట్లాడుతూ సభను 10 రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు.



# గుడ్డు ఉడుకుతలే..!

**ఆలేరు, తెలంగాణ ముచ్చట్లు:**

ఆలేరు, న్యూస్‌టుడే: కోడిగుడ్డు ధర ఆకాశాన్నంటుతోంది.. ఇది పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీ ఏజెన్సీలకు భారంగా మారుతోంది. సోమ, బుధ, శుక్ర వారాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఉడికించిన కోడి గుడ్డు అందించాలి. కానీ కొద్ది నెలలుగా గుడ్డు ధర అమాంతం పెరగడంతో చాలా పాఠశాలల్లో వారానికి ఒకటి, రెండు సార్లు మాత్రమే వడ్డిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు పోషకాహారానికి దూరం అవుతున్నారు. ఒక్కో గుడ్డుకు రూ.5 ప్రభుత్వం చెల్లిస్తోంది. కానీ ప్రస్తుత మార్కెట్లో గుడ్డు ధర రూ.7 వరకు ఉంది.

**ధరలు పెంచితేనే..**

ఐదు నెలలుగా గుడ్డు ధర అమాంతం పెరిగింది. గతంలో ఎప్పుడు ఇంతగా పెరిగిన దాఖలాలు లేవు. కిందటి ఆగస్టు నెలలో రూ.5.50 ఉండగా.. ప్రస్తుతం రూ.7కు చేరింది. రానున్న రోజులలో ఇంకెంత పెరుగుతుందోనని వంట ఏజెన్సీల మహిళలు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40 శాతం వరకు పెంచిన క్రమంలో... పెరిగిన నిత్యావసరాల కనుగుణంగా మధ్యాహ్న భోజన తయారీ ఏజెన్సీలకు ధరలు పెంచాలని కోరుతున్నారు.

**నెలలో 12 సార్లు..**

మధ్యాహ్న భోజనంలో వారంలో మూడు సార్లు.. నెలలో 12 సార్లు గుడ్డును వడ్డించాల్సి ఉంటుంది. ప్రభుత్వం మాత్రం గుడ్డుకు రూ.5 మాత్రమే ఇవ్వడంతో ఒక్కో విద్యార్థిపై నెల పేరిట అదనంగా రూ.24 భారం పడుతోందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ భారం భరించ లేక కొన్ని పాఠశాలల్లో గుడ్డుకు బదులుగా రాగి జావ, ఇతర కూరగాయలను వండి వడ్డిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఏజెన్సీలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటూ..నష్టపోయినా సరే గడ్డును అందిస్తున్నారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**

గుడ్డు ధర పెరగడంతో వంట ఏజెన్సీల నిర్వాహకులు పడుతున్న ఇబ్బందుల విషయం దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని శాఖాపరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతాం. ఏదేమైనప్పటికీ ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు విధిగా వారానికి మూడు రోజులు గుడ్డు అందించాల్సిందే. ఇందులో ఎవరికి ఎలాంటి మినహాయింపులు ఉండవు.




# హోటళ్ల వ్యర్థాలతో అనర్థం

**ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు**

హోటళ్లలో పోగయ్యే వ్యర్థాలను నేరుగా వాన, మురుగునీటి కాలువల్లో పోస్తుంన్నందున కాలువల్లో అవాంతరమేర్పడి వరద సమస్యలు తలెత్తుతున్నాయి. నిబంధనలు పాటించని హోటళ్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అదేవిధంగా వాటిపై చర్యలకు అధికారం లేకపోవడంతో జలమండలి సతమవుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. చెన్నై జలమండలిలో 13.35 లక్షల తాగునీటి కనెక్షన్‌లున్నాయి. ప్రతిరోజు 100 కోట్ల లీటర్ల తాగునీటిని పైపుల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఇందులో 70 కోట్ల లీటర్లు మురుగునీటిగా బయటికి వస్తోంది. ఈ మురుగునీటిని శుద్ధీకరించి కర్మాగారాలకు వినియోగిస్తున్నారు. సముద్రంలో కూడా వదులుతున్నారు. ఆందుకోసం 55 వేల కి.మీ దూరం పైపులు ఏర్పాటు చేశారు.

**రోజుకు 500కుపైగా ఫిర్యాదులు**

ఈ పైపుల్లో అవాంతరాలు తొలగించడానికి 1.35 యంత్రాల మార్గాలున్నాయి. పైపులలో అవాంతరాలు ఏర్పడకుండా నీరు సక్రమంగా పోతుంటే మురుగునీటి సమస్య రాదు. కానీ, మురుగు సమస్యపై రోజుకు 500కు పైగా ఫిర్యాదులు జలమండలికి అందుతున్నాయి. కాలువల్లో అవాంతరాలను సరిచేయడానికి 300కు పైగా యంత్రాలు ఉన్నా రోజురోజుకు సమస్యలు పెరిగిపోతున్నాయి. బహుళ అంతస్తుల గృహాలు, వాణిజ్య సముదాయాల నుంచి వెలువడే మురుగే దీనికి కారణమని అధికారులు గుర్తించారు. బహుళ అంతస్తుల గృహాలు, హోటళ్లు, ఆస్పత్రులు, కల్యాణ మండపాలు, వసతిగృహాలు ఇలా మొత్తం లక్షకు పైగా భవనాల మురుగునీటి పైపులను వీధి పైపులలో ఉన్న యంత్రాల ముఖద్వారాలకు అనుసంధానిస్తున్నారు. భవనం నుంచి వెళ్తున్న పైపుకు ఛాంబర్ అనే ఫిల్టర్ అమర్చాలి. మురుగునీటిలో వచ్చే ఘన వ్యర్థాలు ఫిల్టర్‌లో నిలిచి మురుగునీరు మాత్రం వీధి పైపులో చేరుతుంది. ఫిల్టర్‌లో చేరుతున్న వ్యర్థాలను ప్రతిరోజు రాత్రి సమయంలో శుభ్రతా కార్మికులు తొలగించి శుభ్రం చేయాలి. కానీ, 50 శాతం భవనాలలో ఛాంబర్ సౌకర్యం కల్పించలేదు. ఛాంబరు ఏర్పాటు చేసిన 40 శాతం భవనాలలో పరిరక్షణ కొరవడింది. 10 శాతం భవనాలలో సక్రమంగా పరిరక్షిస్తున్నట్టు జలమండలి ఆరోగ్య శాఖ నిర్వహించిన సర్వేలో తెలిసింది. వ్యర్థాలను ప్రతిరోజు తొలగించడం అదనపు పనిగా భావించిన పలు సంస్థలు ఛాంబర్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకుండా నేరుగా పైపులు ఏర్పాటు చేసుకున్నాయి. అందువల్ల కూరగాయలు, మాంసం వ్యర్థాలను పైపులలో పోస్తున్నారు.

**అంటువ్యాధుల ప్రమాదం**

ఘన వ్యర్థాలతో 30 అడుగుల దూరంలో ఉన్న యంత్రాల ముఖద్వారంలో బయటికి చిమ్ముతున్న మురుగునీరు గృహ ప్రాంతాలు, వీధుల్లో చేరడంతో అంటు వ్యాధులు సోకుతున్నాయి. అదేవిధంగా వాననీటి కాలువల్లో ఉన్న చట్టవిరుద్ధమైన మురుగునీటి కనెక్షన్‌ల ద్వారా 90 శాతం వాణిజ్య సంస్థల నుంచి విడుదల చేస్తున్నారు. ఇలాంటి సంస్థలను గుర్తించి మున్సిపల్ కార్పొరేషన్ జరిమానా విధిస్తోంది. కానీ, చర్యలు చేపట్టడానికి జలమండలికి అధికారం లేనందున నిబంధనలకు విరుద్ధంగా మురుగునీటి పైపుల కనెక్షన్లు పెరిగిపోయాయి. పన్ను చెల్లించకుంటే వెంటనే కనెక్షన్ నిలిపేసే జలమండలి ఛాంబరు ఏర్పాటు చేసుకోని వారిపై చర్యలు తీసుకోవడంలేదన్న ఆరోపణలున్నాయి. దీని గురించి జలమండలి అధికారులు మాట్లాడుతూ.. ఛాంబర్లు ఏర్పాటు చేసుకోని వాణిజ్య సముదాయాల ద్వారా మురుగునీటి సమస్య తలెత్తడం వాస్తవమని చెప్పారు. పూడికతీత పనులు జరుపుతున్నపుడు ఫాస్ట్‌ఫుడ్ వ్యర్థాలే అధికంగా తొలగిస్తున్నట్టు తెలిపారు. వసతి గృహాల నుంచి షాంపు, పాన్‌పరాగ్ ప్యాకెట్‌ల వంటి వస్తువులు నేరుగా పైపులలో వేస్తున్నందున ప్రవాహానికి అవాంతరాలు ఏర్పడుతున్నట్లు అసహనం వ్యక్తం చేశారు. అలాంటి వారి కనెక్షన్ కట్ చేస్తే డివిజన్ కార్యదర్శులు, కార్పొరేటర్లు జోక్యం చేసుకుంటున్నారని వాపోయారు. మండలి ఎండీ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. చెన్నై మహానగంలో మురుగునీటి పైపుల మొత్తం పొడవు 5,500 కిలోమీటర్లు. యంత్రాల ముఖద్వారాల మూతలు 1.3 లక్షలు. 300 పూడికతీత యంత్రాలు. జెట్రాంగ్ యంత్రాలు 177. 321 మురుగనీటి కేంద్రాలు. 21 శుద్ధీకరణ కేంద్రాలున్నాయి.

# ఫార్ములా కారు కేసులో ఈడీ, ఏసీబీ దూకుడు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో ఫార్ములా ఈకారు రేస్ రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ కోర్టును ఆశ్రయించడం కేసు తీవ్రతను మరింత పెంచింది.మరోవైపు.. ఈకేసులోకి ఈడీ ఎంటర్ కావడం ఆసక్తికరంగా మారింది. ఫార్ములా ఈకార్ రేసింగ్‌పై ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసింది. ఇందులో భాగంగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద సెక్షన్లు నమోదు చేసింది. ఏసీబీ కేసు ఆధారంగా ఈడీ అధికారులు.. కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు కేసుల వివరాల కోసం ఏసీబీకి ఈడీ లేఖ రాసింది.ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈకార్ రేసు కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది. నేడు ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేయనున్నారు. హెచ్ఎండీఏ, ఏంఏయూడీలోని మరి కొంత మందిని ఏసీబీ అధికారులు




విచారించనున్నారు. ఇదే సమయంలో ఫార్ములా ఈకారు రేసుకు సంబంధించిన ప్రతీ డాక్యుమెంట్‌ను ఏసీబీ అధికారులు పరిశీలించనున్నారు. ఎఫ్ఈవో నుంచి వచ్చిన ఈమెయిల్స్, ఎల్ఎఫ్ఏతో పాటు లావాదేవీల వివరాలు కూడా ఏసీబీ పరిశీలించనుంది. ఈ క్రమంలోనే నిందితులను ఏసీబీ అధికారులు నోటీసులు ఇవ్వనున్నారు.

# డాక్టర్ సతీష్ కత్తులకు రేవా అవార్డు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

రేవా ఫౌండేషన్ - 2024 (రేవా - రైజింగ్ అవేర్నెస్ ఆఫ్ యూత్ విత్ ఆటిజం) ప్రతిష్ఠాత్మక గాలా అవార్డును డాక్టర్ సతీష్ కత్తుల (ఏపిఐ ప్రెసిడెంట్, యూఎస్)కు ప్రకటించింది. న్యూయార్క్ నగరంలోని ప్రెస్టీజియస్ ఫెర్రీ హోటల్‌లో గురువారం ఆయన ఈ అవార్డును అందుకున్నారు. రేవా ఫౌండేషన్ ఆటిజంతో యువతకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు మద్దతుగా ఉంటోంది. ఈ క్రమంలోనే ఆయా రంగాల్లో ఇతరులకు స్ఫూర్తినిచ్చే వారిని సత్కరిస్తూ, స్ఫూర్తిదాయక అవార్డు గాలా ను ప్రదానం చేస్తున్నారు.

ఇందులో భాగంగా నగరానికి చెందిన డాక్టర్ సతీష్ కత్తుల సేవలను గుర్తించిన ఫౌండేషన్ ఆయనకు ద ఇన్స్పిరేషనల్ అచీవర్ 2024 అవార్డును ప్రదానం చేసి సత్కరించింది. అవార్డు గ్రహీత డాక్టర్ సతీష్ కత్తుల ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా రేవా ఫౌండేషన్ ఆటిజం బాధితులకు మద్దతు




గా చేస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మణి కాంబోజ్, డాక్టర్ రష్మీ శర్మలకు అభినందనలు తెలియజేశారు. తన సేవలను గుర్తించి అవార్డును బహూకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్‌కు పొంగులేటి వార్నింగ్..

- కాంగ్రెస్ కార్యకర్తలు గాజులు తొడుక్కోలేదు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మాజీ మంత్రి కేటీఆర్ అరెస్ట్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమైపోతుందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. అదే జరిగితే కాంగ్రెస్ కార్యకర్తలెవరూ గాజులు తొడుక్కుని కూర్చోలేదన్నారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడీ చర్చ నడుస్తోంది. ఈరోజు సమావేశాల్లో రైతుభరోసాపై చర్చ నడిచింది. దీంతో, బీఆర్ఎస్‌పై మంత్రులు సంచలన ఆరోపణలు చేశారు. ఇదే సమయంలో ఫార్ములా ఈకారు రేసు విషయంపై మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఈ కేసులో కేటీఆర్ అరెస్ట్‌పై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూభారతి చట్టం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదు. తెలంగాణ ప్రజలకు మంచి జరగడం బీఆర్ఎస్ నేతలకు నచ్చదు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే రాష్ట్రం



అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరిస్తున్నారు. అల్లర్లు చేయాలని నియోజకవర్గానికి రూ.2కోట్లు పంపించారు. అల్లర్లు జరిగితే కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ గాజులు తొడుక్కుని కూర్చోలేదు. రాష్ట్రం అగ్నిగుండం అయితే చూస్తూ ఊరుకోం.



# నవ కవనం!.. కొత్త రెక్కలు విచ్చుకుంటున్న సృజన ప్రపంచం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

పుస్తకం కొత్త పుంతలు తొక్కుతోంది. యువతరం సృజనాత్మకతకు పట్టం కడుతోంది. కథ, నవల, చరిత్ర, ప్రక్రియ ఏదైనా సరే కొత్త తరం ఆలోచనలకు, భావజాలానికి ఊపిరిలూదుతోంది. సామాజిక మాధ్యమాల ఉద్ధృతిలో.. పుస్తక పఠనం ప్రమాదంలో పడిపోయిందనే ఆందోళన వెల్లువెత్తుతున్న ప్రస్తుత తరుణంలోనూ రీవీగా దర్శనమిస్తోంది. వైవిధ్యభరితమైన సాహిత్యంతో పాఠకులను ఆకట్టుకొంటోంది. సామాజిక జీవనంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సరికొత్త ఇతివృత్తాలతో పాఠక ప్రపంచాన్ని తట్టి లేపుతోంది. పుస్తకానికి ఏ మాత్రం ఆదరణ తగ్గలేదనేందుకు నిదర్శనంగా నిలుస్తోంది.

ఒక్కో వందలు, వేల సంఖ్యలో అమ్ముడవుతోంది. ఈ క్రమంలోనే నవ తరం పాఠకుల అభిరుచికి ప్రాతినిధ్యం వహించే కొత్తతరం రచయితలు ముందుకు వస్తున్నారు. తమదైన ప్రాపంచిక దృక్పథంతో, భావజాలంతో అద్భుతమైన రచనలు చేస్తున్నారు. హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనలో యువ రచయితల పుస్తకాలు, స్టాల్లు పాఠకులను ఆకట్టుకుంటున్నాయి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ కమిటీ రచయితల కోసం స్వయంగా 7 స్టాళ్లను ఏర్పాటు చేసింది. మరోవైపు పలు ప్రచురణ సంస్థలు సైతం యువ రచయితలకు సముచితమైన ప్రోత్సాహాన్ని అందజేస్తున్నాయి. ఇంచుమించు అన్ని స్టాళ్లలోనూ కొత్త తరం రచయితల పుస్తకాలు కనిపిస్తున్నాయి. రెండో రోజు శుక్రవారం పుస్తక ప్రదర్శన సందర్శకులతో కళకళలాడింది.

కొత్తగా.. పొత్తమొచ్చెనా.. హైదరాబాద్ పుస్తక ప్రదర్శన ప్రతి సంవత్సరం కొత్త రచయితలను పరిచయం చేస్తోంది. ఏటా లక్షలాది మంది పాఠకులు పుస్తక ప్రదర్శనకు తరలి వస్తున్నారు. వేలాది పుస్తకాలు అమ్ముడవుతున్నాయి. సమస్త ప్రపంచం మొబైల్ ఫోన్‌లోనే ఇమిడి ఉందని భావిస్తున్న పరిస్థితుల్లోనూ పుస్తకమే సమస్తమై పాఠకులకు చేరువవుతోంది. కొత్తగా రాయాలనుకొనే ఎంతోమందికి ఇది స్ఫూర్తినిస్తోంది. ‘ప్రతి సంవత్సరం బుక్‌ఫెయిర్‌కు వస్తాను. మొదట్లో పెద్దగా పుస్తకాలు చదివే అభిరుచి కూడా లేదు.. కానీ క్రమంగా అలవాటైంది. ఓ 20 పుస్తకాలు చదివిన తర్వాత నేను కూడా రాయగలననే ఆత్మస్థైర్యం వచ్చింది. ఇప్పుడు రాస్తున్నాను’ అని ఓ యువ రచయిత అభిప్రాయపడ్డారు. సామాజిక దృక్పథంతో రాస్తున్నవాళ్లు కూడా వినూత్నంగా తమ ఆలోచనలను ఆవిష్కరిస్తున్నారు. ‘తాము సైతం’ అంటూ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో భాగస్వాములవుతున్న పలువురు యువ రచయితలు ‘సాక్షి’తో తమ అభిప్రాయాలను, ఆలోచనలను ఇలా పంచుకున్నారు.రచయితగా మారిన పాఠకుడిని: సురేంద్ర శీలం

నేను రచయితను కాదు. పాఠకుడిని. నిజానికి 2019 వరకు పుస్తకాలు పెద్దగా చదవలేదు. ప్రతి సంవత్సరం పుస్తక ప్రదర్శనకు మాత్రం వచ్చాను. మొదట పాఠకుడిగా మారాను. ఆ తర్వాత రాయడం అలవడింది. 2022లో రాసిన ‘పాల్వెట్ట’కు రావిశాస్త్రి సాహితీ పురస్కారం లభించింది. యండమూరి అవార్డు కూడా వచ్చింది. ఇప్పుడు ‘నదూరి మిద్దె’ నవలతో పాఠకుల ముందుకు వచ్చాను.చిన్నప్పటి నుంచి రాస్తున్నాను కదలి, రచయిత్రి

మా నాన్న పేరు రవి. ఆయన రచయిత. ఆ స్ఫూర్తితో చిన్నప్పటి నుంచి రాస్తున్నాను. ప్రేమ, స్నేహం, మానవీయ విలువలను ప్రధాన అంశాలుగా చేసుకొని రాశాను. చిక్‌లిట్ కొత్తగా రాసిన నవల. వెయ్యి కాపీలు ప్రింట్ వేశాం. ఇప్పటికే 500 కాపీలు అమ్ముడయ్యాయి. స్త్రీలకు గొంతు కనివ్వడమే నా రచనల ప్రధాన లక్ష్యం. కొన్ని సినిమాలకు స్క్రీన్‌ప్లేలు కూడా రాశాను. గతంలో రాసిన ‘లెటర్స్ లవ్’ కథల పుస్తకం బాగా అమ్ముడైంది.ఇప్పటి వరకు మూడు, నాలుగు పుస్తకాలు రాశాను.మొదటిసారి 2013లో ‘ఊదారంగు చినుకులు’ కథ రాశాను.‘సాక్షి’ పత్రికలో అచ్చయింది. అంతకుముందు బ్లాగ్స్‌కు ఎక్కువగా రాసేవాడిని. సాక్షిలో ప్రచురించడంతో ఉత్సాహం వచ్చింది. ఏదైనా సరే కొత్తగా చూడడం ఇష్టం. జీవితం, ప్రేమ వంటి విలువల పట్ల నాదైన తాత్వీక దృక్పథంతో రాస్తున్నాను. ఇప్పుడు గన్స్‌అండ్ మాన్సూన్స్‌తో పాఠకుల వద్దకు వచ్చాను.కష్టాల నుంచి ‘అన్వీక్షికి’ ఆవిర్భావం: వెంకట్ శిద్ధారెడ్డి

మొదట్లో నేను రాసిన కథలు, నవలలు అచ్చు వేయడం చాలా కష్టంగా ఉండేది. ప్రచురణ సంస్థలు ముప్పుతిప్పలు పెట్టేవి. ఒక పుస్తకాన్ని ప్రచురించి విక్రయించేందుకు రచయితలే డబ్బులు ఇవ్వాలి. చివరకు వాళ్లకు మిగిలేదేం ఉండదు. ఈ అనుభవాలే ‘అనీవక్షికి’ ప్రచురణ సంస్థను ఏర్పాటు చేసేందుకు దారితీశాయి. ఇప్పటి వరకు మా సంస్థ నుంచి 200 మంది కొత్త రచయితలు వెలుగులోకి వచ్చారు. ఈ ఏడాది 65 కొత్త పుస్తకాలను ప్రచురించాం. ఒక్కో పుస్తకం ఒక్క రోజులోనే వెయ్యి కాపీలు అమ్ముడైన సందర్భాలు ఉన్నాయి.



# రహదారిపై రక్తచరిత్ర

**ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు**

అది కొత్తపేట– నాగోలు రహదారి.. శుక్రవారం సాయంత్రం.. వాహనాల రొద ఒకవైపు.. జన సంచారం మరో వైపు.. ఇదే సమయంలో అక్కడ వేట కొడవళ్లు విరుచుకుపడ్డాయి. సినీ ఫక్కీలో ఓ గుంపు దారుణంగా దాడికి పాల్పడింది. బాధితుల రోదనలు, రక్తపు మరకలతో ఆ ప్రాంతమంతా భయాందోళనతో గజగజ వణికిపోయింది. పాత కక్షలతో.. ఒకరిపై గురి పెట్టి వచ్చిన.. తమకు సంబంధం లేని ఇద్దరు యువకులపై వేట కొడవళ్లతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. చైతన్యపురి పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. ఎల్బీనగర్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పురుషోత్తం అనే వ్యక్తి రెండేళ్ల క్రితం హయత్‌నగర్‌లో జరిగిన పెళ్లి ఊరేగింపు ఏర్పడిన వివాదం నేపథ్యంలో తన స్నేహితుడైన తట్టిఅన్నారంనకు చెందిన బోడ్డు మహేష్ పై బీరు బాటిల్‌తో దాడి చేశాడు.ఈ ఘటనలో తలకు గాయాలైన మహేష్ హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు కోర్టులో నడుస్తోంది. అయితే.. ఆ తర్వాత వీరిద్దరూ రాజీ కోసం మాట్లాడుకున్నారు. పురుషోత్తం వద్ద మహేష్ కొన్ని డబ్బులు కూడా తీసుకున్నాడు. శుక్రవారం కేసు విషయమై మహేష్ కోర్టుకు రావాల్సి ఉంది. కానీ తాను సూర్యాపేటలో ఉన్నానంటూ కోర్టు కానిస్టేబుల్‌కు చెప్పి పురుషోత్తం హత్యకు పథక రచన చేశాడు. నాగోలు వెళ్లే రోడ్డులోని అమరావతి వైన్స్ వద్ద పురుషోత్తం ఉన్నాడనే పక్కా సమాచారంతో మహేష్ తన స్నేహితులైన బెల్లి భరత్, దాసరి సురేందర్ అలియాస్ సూరి తదితరులు కారు, బైక్‌లపై వచ్చారు. పురుషోత్తంపై వేట కొడవలితో దాడి చేయబోగా అతను తప్పించుకున్నాడు. దీంతో పురుషోత్తం స్నేహితులైన సికింద్రాబాద్ తుకారాం గేట్‌కు చెందిన గడ్డమోయిన రాము, నాగోలు తట్టిఅన్నారంనకు చెందిన పాశం నాగరాజులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణాలను కాపాడుకునేందుకు సమీపంలోని ఓ బ్యాంకులో తలదాచుకున్న రాముపై వేట కొడవళ్లతో దాడి చేయడంతో ఆ ప్రాంతమంతా రక్తం మడుగును తలపించింది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్, అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు చైతన్య పురి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరావుతో వివరాలు సేకరించారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చైతన్యపురి పోలీసులు తెలిపారు.

# జీఎస్పీ రిలే నిరాహార దీక్షలు

# తాసిల్దార్ పూర్తి హామీతో దీక్షలు విరమణ..

**తెలంగాణ ముచ్చట్లు నూగురు వెంకటాపురం ములుగు జిల్లా**

మండలంలోగొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలుసర్వే నెంబరు 27 లో 30సంవత్సరాలు గా సాగుచేస్తున్న భూమికోసం గత ఆరు రోజుల నుండివెంకటాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలుచేపట్టటం జరిగింది.శనివారం వెంకటాపురం తాసిల్దారు ఆదివాసీల రిలే నిరాహార దీక్షలకు విచ్చేసికొమురం భీం కాలనీ ఆదివాసీలకు 2/1/2025నా పూర్తి సర్వే చేసి మీ భూమి మీకే అప్పగిస్తానని వెంకటాపురం తాసిల్దారు హామీ ఇవ్వడంతోదీక్షలు విరమించడం జరిగింది ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఆయన అన్నారు. కొమరం భీం కాలనీ ఆదివాసీలు




గత 30సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిని గిరిజనేతరులకి ఇవ్వాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నిరుపేదలైన ఆదివాసీలకు ఏజెన్సీలో సాగు చేసుకొనే హక్కులు లేవా అని అయన ప్రశ్నించారు .వెంకటాపురం మండల తాసిల్దారు హామీతో దీక్షలను విరమిస్తున్నమని లేని పక్షంలో మరల ఇదే సమస్యపై రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు.ఆదివాసీల కోసం అమర్ నిరాహార దీక్ష కూడా సిద్ధమని ఆయన హెచ్చరించారు. వెంకటాపురం మండల టౌన్ లో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతర్లు అక్రమ బవులంతస్తులు నిర్వహిస్తున్నారని అయన అన్నారు.అక్రమ భవనం నిర్మిస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు, 145 సెక్షన్ నమోదు చేయాలని అని ఈ సందర్భంగా కోరారు. రిలే నిరాహార దీక్షలు విరమణ కుమద్దతుగా ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి, ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్,జీఎస్పి ములుగు జిల్లా కమిటీ కోమరంబీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.



# నాగులవంచలో యోగా దినోత్సవం

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యోగా ప్రాముఖ్యత, యోగా వల్ల కలుగు ప్రయోజనాల గురించి పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. ధ్యానం భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక జీవన వారసత్వం అన్నారు. ధ్యానం వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే యోగ నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు యోగా నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోల్లా రేణుక , శ్రీనివాస్ , గోపీచంద్, ప్రశాంతి, పార్వతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## బ్రెయిని స్టార్ స్కూల్లో

# ఘనంగా రామానుజన్ జయంతి

**ఖమ్మం బ్యూరో , తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని సహకార నగర్ లో గల బ్రెయిని స్టార్ స్కూల్లో శనివారం ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని పాఠశాలలో మ్యాథ్స్ ఎక్స్పోను తలపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జైనుల్ పాష మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో ప్రతిభకు పట్టం కట్టేందుకు ఇలాంటి ఎక్స్పోలు ఎంతో దోహదికారిగా ఉంటాయన్నారు. కాగా, విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ లు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేవతి, సునీత, నీలిమ, సంధ్య , శ్రీనివాసరావు, అశోక్, మధు, అబ్రార్, ఆరిఫ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కె ఆర్ గార్డెన్‌లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

**స్టేషన్ ఘనపూర్ తెలంగాణ ముచ్చట్లు**

జనగామ జిల్లా స్టేషన్ ఘనాపూర్ డివిజన్ కేంద్రంలోని కె.ఆర్ గార్డెన్ నందు ఘనంగా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ల ఆధ్వర్యంలో అందరూ కలిసిమెలిసి ఉంటూ కలిసికట్టుగా మినీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు, కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ ఒకరి పట్ల ఒకరు ప్రేమానురాగాలతో మెదులుకుంటూ ఒకరి సంస్కృతి సాంప్రదాయాలను ఒకరు గౌరవించుకుంటూ ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఉండాలని కోరారు, స్టేషన్ ఘనాపూర్ పాస్టర్స్ ఫెలోషిప్ వారికి ఇచ్చిన మాట ప్రకారం వారికి కమ్యూనిటీ హాల్ ని ఏర్పాటు చేసే విధంగా అతి త్వరలోనే కార్యరూపం చేపడుతామన్నారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, ఆర్డిఓ



వెంకన్న, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఆర్ ఐ లు, సతీష్ , కొలిపాక శ్రీకాంత్, పాస్టర్ ఫెలోషిప్ స్టేషన్ ఘనాపూర్ రెవరెండ్ పాస్టర్ మారపాక బాలస్వామి, కందుకూరి దేవవరం, కొర్నేలు, కేఆర్ జోసెఫ్, ఇ.కుమార్ ఎం. కుమార్, సిహెచ్ రాజు, మోజెస్, కాలేబు, రాహేలు బాబు, టి ప్రవీణ్ కుమార్, కే థామస్, సిహెచ్ తిమోతి నియోజకవర్గ పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్‌కు కాంగ్రెస్ నేత కొప్పుల చంద్రశేఖర్ పరామర్శ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. శనివారం ద్వారకా నగర్ లోని వారి నివాసానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వెళ్లి స్వామి రమేష్‌ను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల

# ఓదార్పు స్ఫూర్తిదాయకం

- మణుగూరు ఏరియా జీఎం శ్రీ దుర్గం రాంచందర్ ప్రశంస

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :21**

మణుగూరు ఏరియా సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఓదార్పు స్ఫూర్తిదాయకమని మణుగూరు ఏరియా జీఎం శ్రీ దుర్గం రాంచందర్ అన్నారు. శనివారం సాయంత్రం జీఎం కార్యాలయ ఆవరణలో జరిగిన ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ పొడుపు గంటి రమేష్ 45కుటుంబానికి సహోద్యోగుల ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు మరియు పర్మినెంట్ గార్డులు ఒక లక్ష ఇరవై ఐదు వేల నాలుగు వందలు ఆర్థిక సహకారం రమేష్ సతీమణి సోమలక్ష్మి, కుమారులు శివకుమార్ , సాయికుమార్ లకు అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చిరుద్యోగులైన పెద్ద మనసుతో తోటి వారికి సహాయ పడటం అనేది చక్కని మానవత్వం అని ఆయన ప్రైవేట్ సెక్యూరిటీ కార్డులను సింగరేణి సెక్యూరిటీ గార్డులను ఆయన అభినందించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.అదేవిధంగా తండ్రి చనిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఇద్దరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు కె ఆర్ కె రాజుకు పదిహేను వేల ఎనిమిది వందలు మరియు కే రామకృష్ణ కు పదిహేను వేల రూపాయలు ముఖ్య అతిథి చేతులు మీదుగా వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ సతీమణి సోమలక్ష్మి మాట్లాడుతూ ఆపదలో ఆదుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపింది.తన పెద్ద కుమారుడికి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా ఉపాధి కల్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తికి జీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం శ్రీ డి శ్యాంసుందర్, ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, గుర్తింపు సంఘం నాయకులు వై రామ్ గోపాల్, మేకల ఈశ్వర్,ప్రాతినిధ్య సంఘము నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, పిపి రాంబాబు,విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు యస్ డి నాసర్ పాషా, మంగీలాల్, జమేదారులు దశరథం, రాములు, బి జగన్ నాయక్,సూపర్వైజర్లు రామ్ అవతార్, డి సుధాకర్, షేక్ రబ్బాని షేక్, పి సుధీర్, వి శ్రీనివాస్, ఎన్ సుధాకర్, జె నరసింహారావు, ఏ ప్రవీణ్, పి వీరబాబు, కే సంతోష్, వి సాయిరాం, పి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.



# చెవిలో పూలతో నిరసన

**స్టేషన్ ఘనపూర్ తెలంగాణ ముచ్చట్లు**

స్టేషన్ ఘనపూర్, జనగాం తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరింది, అయిన ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సందేశాలు అందకపోవడానికి నిరసనగా ఈరోజు సమగ్ర శిక్ష ఉద్యోగులు చెవిలో పూలు పెట్టుకుని మొకాళ్ళ నిలబడి నిరసన తెలియజేయడం జరిగింది, తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో 12వ రోజు స్టేషన్ ఘనపూర్ మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం స్టేషన్ ఘనపూర్ మండల బాధ్యులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేశన్ కొరకు గత 11 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నామని, గత 18 సంవత్సరాల నుండి చాలి చాలని వేతనములతో,ఇకనైనా రెగ్యులర్ కాద అనే ఆశతో ఎదురు చూస్తున్నమని, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా బ్రతుకులు మారడం లేదని,గత సంవత్సరం లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో అప్పటి పీసీసీ చైర్మన్ హోదాలో విచ్చేసి మా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీకు సరైన న్యాయం చేసి మిమ్ములను రేగ్యులరైజేశన్ చేస్తానని హామీ ఇచ్చిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకుని మాకు న్యాయం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులనందరిని రెగ్యులర్ చేయాలని,ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాలలో మాకు సరిఅయిన న్యాయం చేసేలా ప్రకటన చేయాలని, మాకు రెగ్యులర్ అయ్యే వరకు టెంట్ వదిలే ప్రసక్తే లేదని, ఈరోజు జనగాం కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ దీక్ష శిబిరం వద్ద చెవిలో పూలతో మొకాళ్ళ పై నిలబడి తమ నిరసన తెలియచేశమని, ఇలా ప్రతి రోజూ ఒక వినూత్న పద్ధతిలో మా నిరసనలు కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూర్ రమేష్, కార్యదర్శి దయాకర్, కోశాధికారి రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, లవన్,తాటికొండ రమేష్, ఐలోని రవి, చంద్ర శేఖర్, రమణ కుమార్,స్వామి, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు



## మంగంపల్లిలో

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- గ్రామ మాజీ రైతు కమిటీ అధ్యక్షులు వెంకట్రామారెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో భాగంగా శనివారం పెద్దమందడి మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ మాజీ రైతు కమిటీ అధ్యక్షులు వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ.. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామంలోని 150 ఇందిరమ్మ ఇండ్లు గుర్తించగా ఇప్పటివరకు 116ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలోని పనుల కోసం హైదరాబాదుకు వెళ్ళిన కూడా ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## హ్యూమానిటీ వాక్ లో

# పాల్గొన్న దరిపల్లి(డేర్), వాణి విద్యార్థులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి దివ్య ఆశీస్సులతో నిర్వహించిన హ్యూమానిటీ వాక్ లో దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల, వాణి ఐటిఐ కళాశాల స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఇవ్వాల్టి వాక్ సందర్భంగా యోగా యొక్క ఆవశ్యకత గురించి ఖమ్మం ప్రజలకు జేఎన్టీయూహెచ్ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ హ్యూమానిటీ వాక్ ఆర్టిఏ ఆఫీస్ నుంచి ఖమ్మం నగర కార్పొరేషన్, ఉపేంద్రయ్య నగర్, ఎస్ ఆర్ ఎన్ బి జి ఎన్ ఆర్ కళాశాల వరకు స్వచ్ఛందంగా నడిచి యోగ యొక్క ఆవశ్యకతను అందరికీ తెలియజేసినారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్రమం నిజంగా శుభ పరిణామం అని, ఇంటి నుంచే ప్రతి ఒక్కరు యోగా సాధన చేసే విధంగా అందరికీ అవకాశం కలగజేసుకొని తద్వారా మంచిని అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కానుగల రాధాకృష్ణ, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, రామారావు, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ నవీన్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, పుల్లయ్య, లక్ష్మణ్, యుగేందర్, త్రివేణి, కళ్యాణ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామి గురునాథం మృతి

- మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం కార్పోరేషన్ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రి గురునాథం మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేశారు. గురునాథం కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# సేవా కార్యక్రమాల్లో పేదలకు చేరువైన యల్ వి

- పేద ప్రజల సమస్యకు పరిష్కారం చూపుతున్న జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు
- సమాజ హితం పర్యావరణం కోసం పాటుపడుతున్న వైనం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు: 21**

బూర్గంపాడు మండలం, అంజనాపురం గ్రామానికి చెందిన లకావత్ తార్యా, సోన, దంప తులకు 2వ సంతానమైన లకావత్ వెంకటేశ్వర్లు 1 నుండి 5వత రగతి వరకు ప్రాథమిక విద్య అంజనాపురంలోనే కొన సాగినారు. 6 నుండి 10వ తరగతి వరకు పాల్వంచ మండలం, కిన్నెరసాని రెసిడెన్సియల్ స్కూలు నందు విద్యాభ్యాసం చేసినారు. ఇంటర్మీడి యట్ బూర్గంపాడు మండలం, క్రిష్ణాసాగర్ చదివినారు. భద్రాచలం నందు ఐటిఐ లో కోర్సును పూర్తి చేశారు. ఉన్నత విద్య, డిగ్రీ మరియు పి.జి. ను పాల్వంచలో పూర్తి చేయడం జరిగింది. విద్యార్థి దశ నుండి వివిద స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ ఇప్పటి వరకు సుమారు ఒక పదమూడు సార్లు రక్త దానం చేసినారు. మరియు వివిద స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ గ్రీన్ భద్రాద్రి పి.ఆర్.ఓగా, కోశాధికారిగా రోటరీ క్లబ్ సభ్యులుగా అనేక సేవా కార్యాక్రమాలలో ముందుంటూ భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీలో లైవ్ మెంబరుగా కొనసాగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నిరుపేదలకు అన్నదానం చేయుట, పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుట, కరోనా సమయంలో ప్రపంచ దేశాలు మొత్తం అతలాకుతలం అయిన సమయంలో తనకున్న పరిధిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ వారికి ఉచిత సేవలు అందించినారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, మాస్కులు, కూరగాయలు, పంచి మరియు వారిలో మనోధైర్యం నింపి వారి అండగా నిల బడినారు. ఎలాంటి రాజకీయ నేపద్యం లేని కుటుంబా నుండి బయటికి వచ్చి బి.ఈడి ని యోగి వేమన యూనివర్సిటీ ద్వారా పట్టా పొంది యున్నారు. విద్యార్ధి దశ చదువుకునే రోజుల్లోనే యన్.యస్.యు.ఐ విద్యార్థి సంఘంబాట పట్టినాడు. ఆనాడే స్కూళ్ళలో, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత లకావత్ వెంకటేశ్వర్లుకే దక్కింది. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఒక పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేందుకే తన వంతు కృషి చేస్తూ అలుపెరుగని కార్యా దక్షతతో అడుగులు ముందుకు వేస్తున్నాడు. ప్రభుత్వం నుండి సమకూరిన సంక్షేమ వధ కాలు పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన అనేక రకాల పథకాలను ప్రజలకు చేరువ అయ్యే టందుకు అధికారులకు సూచనలు, సలహాలు, ఎప్పటి కప్పుడు ఇస్తూ అధికారులకు అందు బాటులో ఉంటూ లోటు పాటులను అందిస్తూ పరిశీలకుడుగా పయణం చేస్తున్నాడు. విద్యా వంతుడు, సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి, ప్రజల్లోను పలుకుబడిఉన్న నేత, ప్రతి మనిషికి ఒక లక్ష్యం అంటూ ఉంటుంది. దానిని చేరుకునేందుకు ఎన్ని ఆటంకాలు ఎదురైన ఎంతటి పోరాటకానికైనా వెనకడుగు వేయకుండా లక్ష్యం వైపు చేరుకోవడమే వారి ధ్యేయం. అటువంటి వ్యక్తి లకావత్ వెంకటేశ్వర్లు.

ప్రజల బాధలను గుర్తించి వాటి పరిష్కారం కోసం రాజకీయాల్లో అడుగుపెట్టిన మపటం లేని మహా వ్యక్తిగా అందరు పట్ల సంస్కారం చూపుతూ ప్రజల్లో తలెత్తే సమస్యలను పరిష్కారాన్ని మార్గం వెతుక్కుంటూ కష్టాన్ని నమ్ముకొని ఏదైనా పని ఇష్టంగా చేపడతారు. అటు ప్రభుత్వానికి, ఇటు అధికారులకు మరియు నేతల మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ తాను అనుకున్న పనులను సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతారు. లకావత్ వెంకటేశ్వర్లు పయనం వెనుక తన సహ ధర్మ చారి దుర్గ అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. భర్తకు తగ్గ భార్యగా, ఇద్దరు పిల్లలు ఇల్లు, పిల్లల యోగక్షేమాలు అన్నీ తానే చూసుకుంటూ, ముందుకు సాగుతూ ఆమె సహకారం మరువలేనిది అని ఆయన తెలియజేశారు. ప్రజాదేవన ఉంటేరాబోయే రోజుల్లో మరిన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు శ్రీకారం చుడతానని తెలిపారు.

2008 నుండీ 2016 వరకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సంస్థలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేసినారు, 2000 నుండి 2003 వరకు తెలంగాణ గిరిజన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు, 2003 నుండి 2005 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. 2006 నుండి 2008 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. 2010 నుండి 2013 వరకు గృహ నిర్మాణ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పని చేశారు. 2013 నుండి 2016 వరకు గృహ నిర్మాణ శాఖ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. 2020 నుండి 2023 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ మెంబర్ గా సేవలందించారు. 2023 నుండి 2024 వరకు భద్రాచలం నియోజకవర్గం ఆత్మ కమిటీ ఛైర్మెన్ గా కొనసాగారు, 2024 నుండి ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గ కొనసాగుతున్నారు..

**ప్రజా సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారు.**

పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ళ తప్ప అనే నినాదాన్ని నమ్ముకున్న వ్యక్తి అవసరమైతే పోరాటాలే శరణ్యమనుకుంటాడు. విద్యార్థి దశ నుండి ప్రజలు పడే కష్టాలను కళ్ళారా చూసి ఆ కష్టాలను తీర్చాలనే ఆలోచనతో పయనిస్తూ వున్నాడు.సిద్ధాంతాలను వదులుకోలేక, చదువులు శాశ్వతం కాదని, ప్రజా సంక్షేమమే శాశ్వతమని తలచి కలిసి పోరాటానికి సిద్ధమైనాడు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రశ్నించేవాడు పోరాటాల ప్రతిమను తెలిపి ప్రజల్లో సరికొత్త చైతన్యం తీసుకురావడానికి ముందు వరుసలో ఉండేవారు పనిలో కార్యదీక్షతతో క్రమ శిక్షణకు మారుపేరుగా, నిబద్ధతకు నిలువుటద్దం, పనిలో అంకిత భావంతో పయనించేవారు.తను చేపట్టిన బాధ్యతను నిస్పాక్షపాతంగా నిర్వర్తిస్తూ కొందరు మెచ్చుకున్నా, మరికొందరు. నొచ్చుకున్నా అనుకున్న పనిని సాధించేందుకు కార్యసాధనతో ముందుకు నడిచే తత్వం

విద్యార్థి దశలో తాను ఎన్.సి.సి. క్యాడెట్గా ఉండేవాడిన ని, క్రమ శిక్షణ, నాయకత్వం లక్షణాలు సేవా బావాన్ని ఆ రోజుల్లోనే అలవర్చుకున్నాడు.

విద్యార్ధి దశలోనే సమస్యలపై పెద్దలను సైతం దిక్కరించి పోరాటానికి సిద్ధపడేవాడు. తప్పుచేసే వారికి శిక్షపడేలా పోరాటం సైతం చేసేవారు.

ఏ సమస్య ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు నడిచేవాడు. ఎంతో ప్రజాధారణ పొంది చెరగని ముద్ర వేసినారు. పేదవాడికి నిలువ నీడ కోసం ఎందరో అధికారుల ఎదుట నినాదిస్తూ తన సత్తా సాటుతూ ముందుకు పోయేవాడు.

పేద ప్రజల కన్నీళ్ళు తుడుస్తూ ముందుకు సాగేవారు. అలుపెరగని బాటసారి తానుండే సమాజం కోసం ఏదో ఒకటి చేయాలని ధృడ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రజల కోసం ప్రత్యే రాష్ట్రం కావాలని ఆనాడు రాష్ట్రం కావాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమ పార్టీలో 2003 నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమంలో కొనసాగారు. ఉద్యమాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చి ముందుకు సాగినారు.సమాజం హితం కోరి, నిస్వార్ధ సేవకు నిదర్శనంగా బాసటగా నిలిచి అనేక మైలు రాయి దాటినారు. పేదవారి సమస్యలు పరిష్కరించే లకావత్ వెంకటేశ్వర్లు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అందుకోవాలని, ఇంకా ఎన్నో పేదవారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని జిల్లా లోని ప్రజలందరూ కోరుతున్నారు.

# సర్వజ్ఞలో ఘనంగా గణిత దినోత్సవం

- భారతీయ గణిత మేధావి శ్రీనివాసరామానుజన్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం, వి.డి.వోస్ కాలనీలోని స్థానిక సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల డైరెక్టర్స్ రిబ్బన్ కట్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలను వేసి ఆయనకు నివాళులు అర్పించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్, మాథ్స్ ఎక్స్పో. క్విజ్, గణిత శాస్త్రానికి సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. వీటికి సంబందించిన పోటీలను నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.డైరెక్టర్ నీలిమా మాట్లాడుతూ గణిత శాస్త్రం సకల శాస్త్రాలన్నింటికి తలమానికమని, చదువులకు, పరీక్షలక కాకుండా నిత్య జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని రామానుజన్ గారి 137వ



జయంతి వేడుకలను పురస్కరించుకొని 1729 సంఖ్య ప్రాధాన్యతను మరియు ఆయనకు గణితంలో గల సామర్థ్యాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. 1729 (1) + (12)'=+(9)' + (10)' ఇలా రాయగల అత్యంత చిన్న సంఖ్యను గురించి కూడా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా గణితం ఎందుకు అంత ప్రాముఖ్యమైంది అంటే రోజు వారి జీవితంలో మొదలయ్యే ప్రతి పనిలో, టైమ్ మేనేజ్మెంట్ లో, ఆర్థిక విషయాలలో, మెదడుకు వ్యాయామం కలిగించడంలో, సమస్యా పరిష్కార నైపుణ్యంలో ఇలా ప్రతి విషయాలలో గణితం చాలా ప్రాముఖ్యమైనది అని వివరించారు. డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ శ్రీనివాసరామనుజన్ లో అసాధారణంగా దాగి ఉన్న అంతర్ దృష్టి, అతణ్ణి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా నిలబెట్టింది. ఏ గణిత సూత్రాన్ని నిరూపణాలు లేకుండా ఆయన ఆవిష్కరించలేదు. గణిత సూత్రాలు, ప్రవచనాలు, సిద్ధాంతాలు, నంబర్ థీ రమ్స్, మొదలైన గణిత సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం శ్రీనివాస రామానుజన్ పేర తపాల బిళ్ళను విడుదల చేసిందని తెలిపారు. అయన జన్మించిన డిసెంబర్ 22వ తేదీని జాతీయ గణిత దినోత్సవముగా నిర్ణయించింది. మన నిత్య జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత అనంతమైనది. గణితం మన జీవితంలో ఒక భాగమైంది. గణితం గురించి తెలియకుండానే ప్రతి చోట గణితం యొక్క ఉపయోగం ఉంటుందని, ప్రతి వస్తువును మనం లెక్కించకుండా ఉపయోగించడం అనేది జరగదు. ప్రపంచం గణితం చుట్టూనే తిరుగుతుంది. గణితం లేకుండా మన జీవితాలను ఊహించుకోవడం అనేది "ఓడ ఉన్న ప్రయాణం లేని నావ లాంటిది" అని విద్యార్థులకు వివరించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, నీలిమా పాల్గొని విద్యార్థులు గణితశాస్త్రం పట్ల అభిరుచిని పెంపొందించుకొని వివిధ రకాల జ్ఞాన పరీక్షలలో పాల్గొని వారి యొక్క ప్రతిభా పాటవాలను పెంపొందించుకోవాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాద్యాలకు ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.





## డాక్టర్ అంబేద్కర్ ను అవమానించిన

# అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి.

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ తెలంగాణ ముచ్చట్లు:**

**టేక్మాల్:** రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యల బాధాకరమని, తక్షణమే ఆయనను మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, ఆదర్శ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఆదర్శ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్నికి పాలాభిషేకం చేశారు. పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరితమైన, తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక , ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని అన్నారు. అమిత్ షా , బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, భారత రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ,ఇది మరోసారి రుజువయిందన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్ ,బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ,ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకుని తక్షణమే మంత్రి పదవి నుంచి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, ముస్లిం మైనారిటీ రైట్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి యంఏ సలీం, నాయకులు ఆకులపల్లి పాపయ్య, కమ్మరి సిద్దయ్య, నాయికోటీ భాస్కర్, బొబ్బిలి సుధాకర్, చింతా రవి, గోవింద చారి, అవినాష్ కుమార్, సాయిబాబా, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు, యువజన సంఘం సభ్యులు దుర్గేష్, అనిల్, నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వనపర్తి బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో గణిత దినోత్సవ ప్రదర్శన

- పాల్గొన్న కంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి పట్టణ బ్రిలియంట్ పాఠశాలో గణిత దినోత్సవ ప్రదర్శనలో భాగంగా శనివారం వనపర్తి నియోజకవర్గ కంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయస్సు లో గణితశాస్త్రం లో విశేష కృషి చేసిన శ్రీనివాస రామానుజన్ జయంతి ని డిసెంబర్ 22 న జరుపుకుంటాము.విద్యార్థుల గణితం అంటే సమస్య సబ్జెక్ట్ గా చాలా మంది భావిస్తారు కాని సమస్యలను ఎలా అధికమించాలో తెలిపేది గణితశాస్త్రం తెలిపారు. విద్యార్థులు చేసిన బార్ గ్రాఫ్, ప్రిన్సిపుల్ ఆటోమెటిక్, జూయోమేటికల్ పార్క్, త్రిగనామెట్రి నృత్య ప్రదర్శన,నిత్య జీవితం లో గణిత ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థుల నాటిక చాలా బాగున్నాయని తెలిపారు.విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాని కి అభినందించ్చారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్స్ గ్రూప్ అఫ్ ఇన్సిట్యూట్ డైరెక్టర్ ప్రసాద్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, ప్రవీణ్, మనీష,మమత, బాలకృష్ణ, సుచరిత, స్వాతి, అమీనలు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి

- సిఎస్.శాంతి కుమారి

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ తెలంగాణ ముచ్చట్లు:**

ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి గౌరవ ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని పర్యటన కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సిఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులకు తెలిపారు. శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు.ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ. ఉపరాష్ట్రపతి పర్యటనలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 నుంచి 4:15 వరకు రెండు గంటల పాటు మెదక్ జిల్లాలో పర్యటనలో ఉంటారని ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ,ఆర్ అండ్ బి, ఇతర శాఖల సమన్వయంతో పని పనిచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి,



పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, డయాస్ ను అలంకరిస్తామన్నమని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సిఎస్ శాంతి కుమారి కి వివరించారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీఎస్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పాలేరు నియోజకవర్గం కేంద్రం కూసుమంచిలో సెమీ క్రిస్మస్ వేడుకలు...

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు మరియు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా... క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ చిమ్మపుడి గ్రామ కార్యకర్త జోనెబోయిన.వెంకటేష్ కి జోహార్లు

- వెంకటేష్ చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు,డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ ప్రజా సంఘాల జిల్లా నాయకత్వం.

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

రఘునాధపాలెం మండలంలో చిమ్మపూడి గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ చిమ్మపుడి గ్రామ కార్యకర్త,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జోనెబోయిన.పాపయ్య చిన్న కుమారుడు చిరంజీవి జోనెబోయిన.వెంకటేష్ దిశ దశ కార్యక్రమం స్థానిక చిమ్మపుడి గ్రామంలో వారి స్వగృహం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొని వెంకటేష్ చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు, మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి, వ్య.కా.స జిల్లా అధ్యక్షుడు మెరుగు.సత్యనారాయణ,ప్రతాపనేని.వెంకటేశ్వర్లు,డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి టీ.ప్రవీణ్,యస్.యఫ్.ఐ నాయకులు వినోద్,మనోజ్ తదితర ప్రజా సంఘాల జిల్లా నాయకత్వం. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు,కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నేడు జిల్లాలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**



ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత జిల్లాలో వివిధ ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత.. సాయంత్రం 4గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు శనివారం రాత్రి ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.



## సరస్వతి పుత్రునికి గజ్జి మధుసూదన్ చేయూత

- పీజీ,పూర్తి చేసేందుకు రూ.40 వేలు నగదు సహాయం

**మాడ్గులపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

నిరుపేద కుటుంబానికిచెందినయువకుడికిచదువు పైనఉన్నటువంటి శ్రద్ధనుచూసి సరస్వతిదేవి సంబరపడి అక్కునచేర్చుకున్నప్పటికీ ఉన్నత విద్యనుఅభ్యసించేందుకు ధనలక్ష్మి కటాక్షం పొందలేకఆర్థికఇబ్బందులతోసతమతమవుతున్న విద్యార్థి ఉన్నత చదువులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకుముందుకు వచ్చి మరోసారి తమ దాతృత్వాన్ని ప్రదర్శించారు శ్రీసోమేశ్వరధార్మిక పరిషత్, చిరుమర్తి శివాలయం కమిటీ చైర్మన్ గజ్జి.మధుసూదన్అమృతవల్లి, దంపతులు. మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నక్క నవీన్ తండ్రి నక్క సైదులు మృతి చెందడంతో ఎలాగో ఆలా ఉన్నత విద్యను పూర్తి చేశాడు. పీజీపూర్తి చేసేందుకు అవసరమైన డబ్బులు లేకఇబ్బంది పడుతున్నాడు.స్థానికుల ద్వారా విషయంతెలుసుకున్నగ్రామానికి చెందిన సామజిక వేత్తశ్రీసోమేశ్వర ధార్మికపరిషత్ అధ్యక్షులు, శివాలయ కమిటీ చైర్మన్ గజ్జిమధుసూదన్ అమృతవల్లి దంపతులు నక్క నవీన్ నాలుగు సంవత్సరాలు బీటెక్ పూర్తి చేసేందుకు ప్రతి ఏడాది రూ.10,000 ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. శనివారం ఈ ఏడాది అందించనున్న రూ.10,000, రూపాయల నగదును శనివారం శ్రీసోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షులు గజ్జి మధుసూదన్ చేతులమీదగా అందజేశారు. నక్క నవీన్ పీజీ పూర్తి చేసేందుకు 40 వేలు నగదు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినశ్రీ సోమేశుధార్మిక పరిషత్ అధ్యక్షుడు, శివాలయం కమిటీ చైర్మన్, గజ్జి మధుసూదన్ అమృతవల్లి దంపతులకు నవీన్ తో పాటు నవీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయగా గ్రామస్తులు అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోమేశ్వర ధార్మిక పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకటాచారి,తో పాటు వల్లోజు ప్రసాద్, గొట్టిపర్తి బచ్చయ్య, అవిరెండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర శరణాగత దీక్షపరుల నగర సంకీర్తన

**ఆత్మకూర్, తెలంగాణ ముచ్చట్లు:**

శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయములో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉదయం నాలుగు గంటల నుండి పంచామృతాలతో వేద పండితులు ఆరుట్ల మాధవమూర్తి వేదమంత్రోచ్ఛరణతో అభిషేకాలు,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో నగర సంకీర్తన శ్రీ వెంకటేశ్వర స్వామి శరణాగత దీక్షపరులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి నామాలు గోవిందా శ్రీ గోవిందా గోకుల నందన గోవిందా అని స్మరించుకుంటూ నగర సంకీర్తన నిర్వహించారు. గ్రామస్తులు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నీలారగించి పుష్పాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సత్యనారాయణ, శ్రీ వెంకటేశ్వర స్వామి భజన మండలి అధ్యక్షులు పరికరాల వాసు, మునుకుంట్ల సతీష్, విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్ష కార్యదర్శులు నాగ బండి శివప్రసాద్, పోలు రాజేష్, భక్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బాల సైంటిస్టుల ఇన్ స్పైర్ -2024...

- వెల్లివిరిసిన చిన్నారుల సృజనాత్మకత...
- అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శన..
- ముఖ్య అతిథిగా హాజరైన డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**





స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇన్ స్పైర్ 2024... చిన్నారుల మేధస్సును చాటి చెప్పింది. సృజనాత్మకతతో అణువు నుంచి అంతరిక్షం దాకా 200 పైగా ఎగ్జిబిట్స్ ఇన్స్పైర్లో ప్రదర్శించారు. అంతరిక్ష యానం, పర్యావరణ పరిరక్షణ, సోలార్ ఎనర్జీ, ఆహారము, రవాణా రంగం, సౌర కుటుంబం, వాతావరణ మార్పులు, దేవాలయాలు, మానవ శారీరక వ్యవస్థ, అంతర్భాగాలు, వ్యవసాయం, తదితర అంశాలలో విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రదర్శించారు. ఈ ఇన్ స్పైర్ ఎక్స్ పోలో ముఖ్యంగా చిన్నారి లౌక్య కోల్ మైన్స్ ఎగ్జిబిట్ ను, అభయ్ కృష్ణ హైడ్రాలిక్ బ్రిడ్జ్, కీర్తన అయోధ్య రామ మందిరం ఎగ్జిబిట్ ను, మనీష్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను, నిరూప ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వ్యవస్థను, ఆద్య హెరిటేజ్ ఆఫ్ హైదరాబాద్, ప్రణీత వాయు కాలుష్యం ఎగ్జిబిట్ ను, దియా ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థను, ఉత్కర్ష్ సోలార్ వ్యవస్థను, దీపక్ లేయర్స్ అండ్ సాయిల్స్, మోక్షిత్ కృష్ణ స్టేట్ అండ్ క్యాపిటల్స్ ఎగ్జిబిట్ ను, దక్ష్ స్మార్ట్ సిటీస్, హేయన్షు స్మార్ట్ విలేజెస్ ఎగ్జిబిట్స్ , ప్రజ్ఞ గ్యాస్ లీకేజీ ప్రాజెక్టు,దిత్య శివన్య క్లైమేట్ చేంజ్ వ్యవస్థ ను ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్ అందరినీ అబ్బురపరిచాయి, ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల నుండి మొదలుకొని ఐదో తరగతి విద్యార్థుల వరకు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన ఇన్ స్పైర్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ ఎక్స్ పోలు దోహదపడతాయన్నారు, ఈ ఎక్స్ పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో నమూనాలను తయారుచేసి వారి మేధస్సును తెలియజేశారని తెలిపారు. చిరుప్రాయం నుంచి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేల ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం హర్షనీయమన్నారు.పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక, వైజ్ఞానికా ఒలంపియాడ్ ,మహనీయుల పర్వదినాలు, స్కూల్ డే ఇన్ స్పైర్ లతో, విద్యార్థులను నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలుచెప్పాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



జమిలి ఎన్నికల పేరుతో మరోసారి కుట్రలు లేపి భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ" భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం హాస్య ప్రదమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మన ధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని అంబానీ అదానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందని ఆరోపించారు. కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ ఐక్యతను మంటగల్పుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయాన్ని వృధా చేయడం సరైనది కాదని ఆయన హితువు పలికారు. కేంద్ర హోం శాఖ మంత్రి అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది అణగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, భూమా వెంకన్న, వేల్పుల కొమురయ్య, శివరాత్రి సోమయ్య, సిఐటియు నాయకులు ఎల్లయ్య, గడ్డం పరశురాములు, ఎడవెల్లి కుమార్, రాచర్ల రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయల హుండీ ఆదాయం 41,96,612

**పాపన్నపేట,తెలంగాణ ముచ్చట్లు**

పాపన్నపేట మండల పరిధిలోని శ్రీ ఏడు పాయల వన దుర్గ భవాని దేవస్థానంలో హుండీ లెక్కింపు నిర్వహించారు రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు 59 రోజులకు గాను హుండీ ఆదాయంరూ.41,96,612 వచ్చినట్లు ఈవో చంద్రశేఖర్ తెలిపారు దేవాదాయ శాఖ నుండి ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి మరియు కార్యక్రమం లో ఏడుపాయల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 600 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం
- భూ భారతి చట్టం ద్వారా పేదల భూ హక్కులు పటిష్టం
- కల్లూరు మండలంలో డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి
- ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి*

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల అంచనా విలువతో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి తినేందుకు సరిపడా భోజనం, కట్టు కునేందుకు బట్టలు, ఉండటానికి ఒక చిన్న ఇల్లు ఉండాలని కోరిక ఉంటుందని అన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించాలని గతంలో వైయస్సార్ హయంలో రికార్డు స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందని, నేడు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేస్తుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల కోసం ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఒకటి నిర్మిస్తామని, సుమారు 600 ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ లు నిర్మించడం జరుగుతుందని, నేడు కల్లూరు మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి, వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని మంత్రి తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికి దశ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు.వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల, మతాల కతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ప్రజా పాలనలో ప్రతి గ్రామం నుంచి సేకరించిన దరఖాస్తులలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే చేపట్టామని, ఇప్పటి వరకు 21 లక్షల 17 వేల 734 మంది సర్వే పూర్తయిందని అన్నారు. డిసెంబర్ నెలాఖరులోపు సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఎక్కువ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గానికి గతంలో మంజూరై లబ్ధిదారులకు అందించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని, వీటి నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు అభద్రతా భావం తొలగించి, వారిలో విశ్వాసం కల్పించేందుకు తెలంగాణ భూ భారతి చట్టం 2024 ప్రవేశపెట్టామని అన్నారు. గతంలో పెండింగ్ ఉన్న 9 లక్షల సాదా బైనామా దరఖాస్తులకు ఇందిరమ్మ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. ప్రజల కోసం తయారు చేస్తున్న భూ భారతి చట్టం సభలో ఆమోదం జరిగే సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు అసెంబ్లీకి హాజరు కాకపోవడం విచారకరమని అన్నారు.

కల్లూరు మండలంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని, అదే విధంగా రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల డిమాండ్ మేరకు నెల రోజులలో కల్లూరు మున్సిపాలిటీ మంజూరు చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ముగిసి ఆరు నెలల గడవక ముందే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గర్వ కారణమని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా ఇండ్లు కేటాయించాలని ఎంపీ మంత్రిని కోరారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి నమూనా ఇండ్లు నిర్మించడం సంతోషకరమని అన్నారు. ప్రజా పాలన రావాలని ప్రజలు ఆశించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించారని, వారి రుణం తీర్చుకునే దిశగా పని చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో గిరిజన, గ్రామీణ ప్రజలు అధికంగా ఉంటారని, ఇక్కడ అధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మంత్రి ప్రత్యేక దృష్టి సాధించి అదనపు ఇండ్లు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కల్లూరు మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కోరారు. కల్లూరు మండలంలో విద్యార్థులు చాలా బాగా చదువుతున్నారని, ఇక్కడ ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ వసతి లేదని, ఇంటర్ పిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలని, కల్లూరు మున్సిపాలిటీగా తయారు చేయాలని, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, కల్లూరు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నీరజ ప్రభాకర్, డి. ఆనంద్, సిడిసి ఛైర్మన్ కె. నరేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ జయపాల్, మునిసిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





ఆదివారం 22–12–2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# జమిలి ఎన్నికల జేపీసీ చైర్‌పర్సన్‌గా పీపీ చౌధరి

ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు

జమిలి ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును అధ్యయనం చేయనున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి రాజస్థాన్ ఎంపీ పీపీ చౌధరి నేతృత్వం వహించనున్నారు. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకున్నారని లోక్‌సభ సచివాలయం శుక్రవారం రాత్రి వెల్లడించింది. వృత్తి రీత్యా న్యాయవాది అయిన పీపీ చౌధరి రాజస్థాన్‌లోని పాలి లోక్‌సభ స్థానం నుంచి వరుసగా మూడోసారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2025 బడ్జెట్ సమావేశాల చివరి వారం తొలిరోజు తన నివేదికను జేపీసీ పార్లమెంటుకు సమర్పించాలని గడువు విధించారు.



**తీర్మానాలకు పార్లమెంటు ఆమోదం**

జమిలి ఎన్నికల బిల్లుతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును జేపీసీకి పంపించే తీర్మానాలను, కమిటీ సభ్యుల సంఖ్యను 39కి పెంచే ప్రతిపాదనను పార్లమెంటు ఉభయ సభలు శుక్రవారం ఆమోదించాయి. ఈ తీర్మానాలను కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభలో, రాజ్యసభలో విడివిడిగా ప్రవేశపెట్టారు.

**జేపీసీ సభ్యులుగా కె.లక్ష్మణ్, విజయసాయిరెడ్డి**

జమిలి ఎన్నికల కోసం 39 మందితో ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటు కమిటీలో రాజ్యసభకు చెందిన 12 మంది పేర్లను వెల్లడించారు. ఇందులో తెలంగాణ నుంచి బీజేపీ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ నుంచి వైకాపా సభ్యుడు వి.విజయసాయిరెడ్డిలకు అవకాశం దక్కింది. మిగిలినవారిలో బీజేపీ నుంచి ఘనశ్యాం తివారీ (రాజస్థాన్), భువనేశ్వర్ కలితా (అస్సాం), కవితా పటిదార్ (మధ్యప్రదేశ్), సంజయ్‌కుమార్ ఝా( జేడీయూబిహార్), కాంగ్రెస్ నుంచి రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా(రాజస్థాన్), ముకుల్ బాలకృష్ణ వాస్నిక్ (రాజస్థాన్), సాకేత్ గోఖలే (టీఎంసీపశ్చిమబెంగాల్), పి.విల్సన్ (డీఎంకేతమిళనాడు), సంజయ్‌సింగ్ (ఆప్‌దిల్లీ), మానస్‌రంజన్ మంగరాజ్ (బీజేడీఒడిశా)కు అవకాశం కల్పించారు. దీంతో మొత్తం 39 సభ్యుల్లో బీజేపీ నుంచి 16, ఎన్డీఏ మిత్రపక్షాలు టీడీపీ, జనసేన, జేడీయూ, ఎల్‌జేపీఆర్‌పీ, శివసేన, ఆర్‌ఎల్‌డీ నుంచి ఒకొక్కరిచొప్పున ఆరుగురు, కాంగ్రెస్ నుంచి ఐదుగురు, సమాజ్‌వాదీ పార్టీ నుంచి ఇద్దరు, తృణమూల్ కాంగ్రెస్ నుంచి ఇద్దరు, డీఎంకే, సీపీఎం, ఎన్‌సీపీ, శివసేన యూబీటీ, వైసీపీ, ఆప్, బీజేడీల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించినట్లయింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, ఒడిశా నుంచి అత్యధికంగా నలుగురు సభ్యులకు స్థానం లభించింది.



# నా సొంత ఖర్చులతో రేవతి పిల్లలిద్దరికీ చదువు చెప్పిస్తాను.

- కిమ్స్ ఆస్పత్రికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- బాలుడు శ్రీజ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన మంత్రి కోమటిరెడ్డి
- కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కొడుకు శ్రీతేజ్
- వ్యక్తిగతంగా ప్రతిక్ ఫౌండేషన్ నుంచి రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించిన మంత్రి.

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

అసెంబ్లీ సమావేశాలు అనంతరం నేరుగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజను మంత్రి పరామర్శించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కిమ్స్ ఆసుపత్రిలో శ్రీ తేజ ఆరోగ్యం పై మంత్రి ఆరా తీశారు. అనంతరం.. శ్రీ తేజ తండ్రికి రూ.25 లక్షల చెక్ ను మంత్రి అందించారు. ఈ క్రమంలో.. శ్రీతేజ కుటుంబానికి అన్ని రకాల సహాయం అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు.తన సొంత ఖర్చులతో రేవతి పిల్లలిద్దరికీ చదువులు చెప్పిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈనెల 4న పుష్ప 2 బెనిఫిట్ షో కోసం సంధ్య థియేటర్‌కి రేవతి, భాస్కర్, వారి పిల్లలు శ్రీ తేజ, సాన్విక వెళ్లారని అన్నారు. ఈ క్రమంలో హీరో అల్లు అర్జున్ బౌన్సర్లతో అక్కడికి వచ్చారు.. అక్కడే ఉన్న అన్ని థియేటర్లకు వచ్చిన సినిమా ప్రియులు కూడా హీరోని చూడటానికి వచ్చిన సమయంలో తొక్కిసలాట జరిగింది.. ఈ తొక్కిసలాటలో రేవతి చనిపోయింది.. కుమారుడు కోమాలోకి వెళ్ళాడు.. వెంటనే ఆస్పత్రికి తీసుకువచ్చినప్పటికి తల్లిని వైద్యులు బ్రతికించలేకపోయారని మంత్రి చెప్పారు. బాబు.. వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు.. రేవతి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. పేద ఆర్య వైశ్య కుటుంబంలో జన్మించిన వీరు.. ఇప్పటికే భాస్కర్ ఆరోగ్య సమస్యలతో ఉన్నారని మంత్రి తెలిపారు. వద్దన్నా వచ్చి థియేటర్‌లో హడావుడి చేసిన హీరో మీద కేసు నమోదు అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ఇంకా కామెంట్ చేయను.. అబ్బాయి ఆరోగ్యం చాలా విషమంగా ఉందన్నారు. మరోవైపు.. ప్రతీక్ ఫౌండేషన్ తరపున రేవతి కుటుంబానికి రూ. 25 లక్షలు చెక్ ఇచ్చానని చెప్పారు. ఆస్పత్రి వారికి కూడా చెప్పాము.. ఆ కుటుంబం నుంచి డబ్బులు ఒక్క పైసా కూడా తీసుకోవద్దని చెప్పానన్నారు. ఇక నుంచి నో బెనిఫిట్ షోస్.. ఏదేమైనా దేశ చరిత్రకు సంబంధించి, ఇంకేదైనా దేశం గురించిన సినిమా అయితే ఆలోచిస్తామని మంత్రి వెల్లడించారు. పుష్ప 2తో ఇంకా బెనిఫిట్ షోలు రద్దు అని చెప్పారు. తాను కూడా పుష్ప 2 చూసానని.. కానీ ఇక సినిమాలు చూడొద్దని డిసైడ్ అయ్యానన్నారు మంత్రి కోమటిరెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం తరపున.. భాస్కర్ కుటుంబానికి సారీ చెబుతున్నామని చెప్పారు. భర్తకి పునర్జన్మ ఇచ్చి ఆమె వెళ్ళిపోయింది.. ఈ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తానే చూసుకుంటానని వెల్లడించారు. సీఎం ఆదేశించారు.. ఆ అబ్బాయిని రక్షించుకోవడానికి ఎంత ఖర్చు అయినా తామే చూసుకుంటామన్నారు. శ్రీ తేజ పరిస్థితి చూస్తే భయం వేసింది.. రెండు మూడు రోజులు గడిస్తే చెప్పో వచ్చని చెప్పారు. మాటలు రావొచ్చు రాకపోవచ్చని వైద్యులు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు.




# దళిత క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- సింఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ ప్రభుత్వం సర్వమత సమానత్వాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజలు ఇతర మతాలను కించపరిచే చర్యలకు పాల్పడితే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఎల్బీ స్టేడియంలో క్రిస్‌మస్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీస్తు బోధనలోని "నిన్ను నువ్వు ప్రేమించినట్లు ఇతరులను ప్రేమించు" అనే సందేశం సమాజానికి మార్గదర్శకమని చెప్పారు. విద్య, వైద్యం వంటి రంగాల్లో క్రిస్టియన్ మిషనరీలు నిరుపేదలకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో క్రిస్టియన్ సంస్థలు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.డిసెంబర్ నెలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఇది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కూడా సాక్ష్యం అని గుర్తుచేశారు. ఈ పండుగను రాష్ట్రం అంతటా అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. దళిత క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు ప్రముఖులు, మంత్రులు, క్రిస్టియన్ పెద్దలు పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.



## అమెరికాకు తప్పిన షట్ డౌన్ ముప్పు

# నిధుల బిల్లుకు చివరి క్షణంలో

ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు

షట్‌డౌన్ గండం నుంచి అమెరికా బయటపడింది. కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనలను తొలగించి కొత్తగా ప్రవేశపెట్టిన కీలకనిధుల బిల్లును ప్రతినిధుల సభ, సెనెట్ ఆమోదించాయి. 201819లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కీలకనిధుల బిల్లుకు ఆమోదం లభించక 35రోజులపాటు అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించాయి.ట్రంప్ డిమాండ్లతో నిలిచిపోయిన కీలకనిధుల బిల్లును అమెరికా ఉభయసభలు చివరిక్షణంలో ఆమోదించాయి. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి వరకు గడువు ఉండగా తొలుత స్పీకర్ మైక్ జాన్సన్ ప్రవేశపెట్టిన కొత్త బిల్లుకు ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. అయితే కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తిన డిమాండ్లను బిల్లు నుంచి తొలగించారు. అనంతరం ఆ బిల్లును సెనెట్‌కు పంపారు. అక్కడ కూడా ఆమోదం లభిస్తే అమెరికాకు షట్‌డౌన్ ముప్పు తొలగిపోనుంది.

**బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన రిపబ్లికన్లు**


ప్రభుత్వ కార్యకలాపాలు, జీతాల చెల్లింపులకు అవసరమైన నిధుల కోసం బైడెన్ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టింది. ట్రంప్ దాన్ని తొలుత తిరస్కరించారు. ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూర్చటంతో పాటు ఆర్థిక బాధ్యతలు నిర్వర్తించేందుకు బిల్లులో రెండేళ్లపాటు రుణాలపై పరిమితి ఎత్తివేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రతినిధులసభ స్పీకర్ మైక్ జాన్సన్ బిల్లు ప్రవేశపెట్టగా సభ 235174ఓట్ల తేడాతో తిరస్కరించింది. 38మంది రిపబ్లికన్లు డెమొక్రాట్లతో కలిసి బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారు.

**'అధికార మార్పిడికి అంతరాయం'**

ఈ పరిణామాలపై శ్వేతసౌధం కీలక వ్యాఖ్యలు చేసింది. షట్‌డౌన్ వస్తే అధికార బదిలీకి అంతరాయం ఏర్పడుతుందని హెచ్చరించింది. రిపబ్లికన్ల నుంచి వ్యతిరేకత రావడం వల్ల ట్రంప్ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. దీంతో బిల్లులో మార్పులు చేశారు. ట్రంప్ డిమాండ్లను తొలగించి ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు, విపత్తు సహకారం వంటి అంశాలతో 118పేజీల కొత్త బిల్లును స్పీకర్ మైక్ జాన్సన్ ప్రవేశపెట్టారు. 36634తో ఓట్లతేడాతో ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. మెజారిటీ రిపబ్లికన్లు కొత్తబిల్లుకు అనుకూలంగా ఓటేశారు. అనంతరం సెనెట్‌కు పంపించారు. సెనెట్‌లో డెమొక్రాట్లకు ఆధిక్యం ఉన్నందున అక్కడ కూడా బిల్లు ఆమోదం పొందడం లాంఛనంగా మారింది. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి లోపు ఈ బిల్లును సెనెట్ ఆమోదించాల్సి ఉంది.

**ట్రంప్ హయాంలో షట్‌డౌన్**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఉన్న సమయంలో 201819 మధ్య దాదాపు 35 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. దేశ చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది. ఈ సారి కూడా అలాంటి పరిస్థితులు ఎదురవుతాయనుకున్నా ఆఖరి నిమిషంలో అమెరికాకు షట్‌డౌన్ ముప్పు తప్పింది.



# రష్యాపై 9/11 తరహా దాడి కజాన్ పట్టణంపై డ్రోన్లతో విరుచుకుపడ్డ ఉక్రెయిన్

ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు

రష్యా, ఉక్రెయిన్ మధ్య దాడులు ప్రతిదాడులు ఉద్ధృతంగా సాగుతున్నాయి. అమెరికా, పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలతో రష్యా నగరాలపై దాడుల తీవ్రతను ఉక్రెయిన్ మరింత పెంచింది. తాజాగా ఉక్రెయిన్ డ్రోన్లు రష్యాలోని కజాన్ నగరాన్ని వణికించాయి. కజాన్ నగరంపైకి ఉక్రెయిన్ ఎనిమిది డ్రోన్లు ప్రయోగించగా, 6 డ్రోన్లు బహుళ అంతస్తుల భవంతులను తాకాయి. మరొకటి పారిశ్రామిక ప్రాంతంలో పడింది. ఒక దానిని రష్యా గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేయగా అది నదిలో పడింది. అయితే ఒక డ్రోన్‌కు సంబంధించిన దాడి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ దాడి అచ్చం న్యూయార్క్‌లో జరిగిన 9/11 దాడుల తరహాలోనే ఉంది. ఉక్రెయిన్‌కు చెందిన మానవరహిత డ్రోన్ బహుళ అంతస్తు భవనంలోకి చొచ్చుకెళ్లింది. ఫలితంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు వివరించారు. కజాన్‌లోని విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు రష్యా మీడియా పేర్కొంది. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడ కుండా రెండు రోజుల పాటు అధికారులు ఆంక్షలు విధించారు.

**జెలెన్‌స్కీ స్వగ్రామంపై రష్యా వైమానిక దాడి**

రష్యా సైతం ఉక్రెయిన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వగ్రామంపై రష్యా వైమానిక దాడి చేసింది. ఈ ఘటనలో 15 ఏళ్ల బాలిక సహా ఆరుగురు గాయపడ్డారు. మూడు బహుళ అంతస్తుల భవనాలు, 17 నివాసాలు, పలు వాహనాల సైతం దెబ్బతిన్నాయి. రష్యా 113 డ్రోన్లను ప్రయోగించిందని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. వాటిలో 57 డ్రోన్లను తమ వైమానిక శాఖ కూల్చివేసిందని వెల్లడించారు. మరో 56 డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని చెప్పారు.



# సీఎం ఫడణవీస్ వద్దే హోంశాఖ

ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు

మహారాష్ట్రలో మంత్రులకు శాఖలను కేటాయించింది కొత్తగా కొలువుదీరిన మహాయుతి ప్రభుత్వం. కీలకమైన హోం శాఖను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ నిర్వహించనున్నారు. అంతేకాకుండా సాధారణ పరిపాలన, విద్యుత్, న్యాయ, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ శాఖలు కూడా ఫడణవీస్ అధీనంలోనే ఉండనున్నాయి. మరోవైపు డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందేకు పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ, ప్రజా పనుల (పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్) శాఖల బాధ్యలను అప్పగించారు. మరో ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు ఆర్థికశాఖ, ఎక్సైజ్ శాఖలను అప్పగించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి చంద్రశేఖర్ భవంకులే రెవెన్యూశాఖ అప్పజెప్పారు. ఈ మేరకు గవర్నర్ ఆమోదం తెలిపారు.

**మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం!**

మహారాష్ట్ర 18వ ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడణవీస్ డిసెంబర్ 5న ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. దేవేంద్ర ఫడణవీస్ సీఎంగా ప్రమాణం చేయడం ఇది మూడోసారి కావడం విశేషం. అనంతరం శివసేన పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ శిందే, ఎన్‌సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. ముంబయి ఆజాద్ మైదాన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ తదితర ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నేతలతోపాటు బాలీవుడ్ ప్రముఖులు హాజరయ్యారు.

**భారీ విజయం**

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం దక్కించుకుంది. 288 అసెంబ్లీ స్థానాలకుగానూ మహాయుతి కూటమి మొత్తంగా 230 సీట్లు సొంతం చేసుకుంది. అందులో బీజేబీ 132 స్థానాల్లో విజయం సాధించగా, శివసేన 57, ఎన్సీపీ 41 సీట్లు గెలుపొందాయి.



# ఓం ప్రకాశ్ చౌతాలాకు కన్నీటి వీడ్కోలు

ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు

ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా అంత్యక్రియలు శనివారం జరిగాయి. చౌతాలా సొంత జిల్లా శిర్సాలోని వ్యవసాయ క్షేత్రం తేజా ఖేడాలో మధ్యాహ్నం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీతో పాటు పలువురు నేతలు చౌతాలా భౌతికకాయానికి నివాళులర్పించారు.గురుగ్రామ్‌లోని తన నివాసంలో ఓం ప్రకాశ్ చౌతాలా గురువారం మధ్యాహ్నం గుండెపోటుకు గురయ్యారు. వెంటనే ఆయన్ను మేదాంత ఆసుపత్రికి తరలించారు. అక్కడ అర్ధరాత్రి 12 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే హరియాణా ప్రభుత్వం మూడు రోజులపాటు సంతాపదినాలను, అన్ని కార్యాలయాలకు శనివారం సెలవును ప్రకటించింది.




# క్రైమ్ బ్రాంచ్‌కు పార్లమెంట్ తోపులాట కేసు

ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు

పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం జరిగిన తోపులాట ఘటనలో లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీపై నమోదైన కేసు దిల్లీ క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యింది. తోపులాటలో ఎంపీలు ప్రతాప్ చంద్ర షడంగీ, ముకేశ్ రాజ్‌పుత్‌కు గాయాలు కావడానికి రాహుల్ గాంధీయే బాధ్యుడని ఆరోపిస్తూ బీజేపీ ఎంపీలు హేమంగ్ జోషి, అనురాగ్ ఠాకూర్, బాన్సురీ స్వరాజ్ పార్లమెంట్ స్ట్రీట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద రాహుల్‌పై కేసు నమోదైంది. ఆ కేసును ఇప్పుడు దిల్లీ క్రైమ్‌బ్రాంచ్ దర్యాప్తు చేయనుంది. రాహుల్‌ను విచారణకు పిలిచి వాంగ్మూలం నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఘటనాస్థలంలోని సీసీటీవీల ఫుటేజీని తమకు అందించాలని వారు పార్లమెంటు అధికారులకు లేఖ రాయనున్నారు. ఎంపీలు షడంగీ (ఒడిశా), రాజ్‌పుత్ (ఉత్తర్‌ప్రదేశ్) వాంగ్మూలాలను వారు నమోదు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పార్లమెంటు ప్రాంగణంలో బీజేపీ ఎంపీలు గురువారం అనుచితంగా ప్రవర్తించారంటూ హస్తం పార్టీ నేతలు దాఖలు చేసిన ఫిర్యాదుపై విడిగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంపై న్యాయ సలహా కోరినట్లు పోలీసులు తెలిపారు.

దానితో పాటు బీజేపీపై కాంగ్రెస్ ఎంపీలు చేసిన ఫిర్యాదుపైన కూడా దిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేపట్టనున్నారు. అంబేద్కర్‌ను అవమానించారంటూ ఎన్డీఏ, ఇండియా కూటమి ఎంపీలు పరస్పరం ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో పార్లమెంటు మకరద్వారం మెట్ల వద్ద వారి మధ్య తోపులాట జరిగింది. మెట్లపై కూర్చున్న తమను తోసుకుంటూ రాహుల్ సభలోకి వెళ్లడానికి ప్రయత్నించారని బీజేపీ ఎంపీలు ఆరోపిస్తున్నారు.

**రాహుల్‌పై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు**

అమిత్ షా ప్రసంగానికి సంబంధించి నేరపూరితంగా ఎడిట్ చేసిన ఓ వీడియోను రాహుల్‌గాంధీ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబె ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు అందజేశారు. స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. అంబేద్కర్ పట్ల దేశ తొలి ప్రధాని నెహ్రూ అనుచితంగా వ్యవహరించిన తీరును షా తన ప్రసంగంలో ప్రస్తావించారని, రాహుల్ తెలివిగా సంబంధిత వీడియోను ఎడిట్ చేసి చూపుతున్నారని ఆరోపించారు. ఆయన్ను సభ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు.

**అమిత్ షా రాజీనామా చేయాల్సిందే!**

అంబేద్కర్‌పై వ్యాఖ్యల వ్యవహారంలో అమిత్ షా క్షమాపణలు చెప్పాల్సిందేనని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దిల్లీలోని విజయ్ చౌక్ వద్ద వారు నిరసన ప్రదర్శన చేపట్టారు. అక్కడి నుంచి పార్లమెంటుకు ర్యాలీగా వెళ్లారు. పార్లమెంటు ప్రాంగణంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ విలేకర్లతో మాట్లాడుతూ, అమిత్ షా రాజీనామా చేయాల్సిందేనన్నారు. ఎంపీల తోపులాటకు సంబంధించి రాహుల్‌పై కేసు నమోదు చేయడాన్ని ఆమె తప్పుబట్టారు. అంబేద్కర్‌పై షా వ్యాఖ్యల వ్యవహారం నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించేందుకే రాహుల్‌పై కేసు పెట్టించారని ఆరోపించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in





## 'భూత్ బంగ్లా'లోకి టబు?

బాలీవుడ్ కథానాయకుడు అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా'లోకి సీనియర్ నాయిక టబు అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అక్షయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రియదర్శన్ తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే చిత్రీకరణ మొదలుపెట్టినట్లు తెలిపింది చిత్రబృందం. తాజాగా ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. "హెరాఫేరి'లో చివరిసారిగా ప్రియదర్శన్, అక్షయ్‌తో కలిసి పనిచేసింది టబు. ఇప్పుడీ హారర్ కామెడీ స్క్రిప్ట్‌ను ఇష్టపడిందామె. దర్శకుడు సృష్టించిన ఓ క్రేజీ ప్రపంచంలో అడుగుపెట్టడానికి చాలా ఉత్సాహంగా ఉంది. త్వరలో తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను మొదలు పెట్టనుంది టబు" అని అక్షయ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. 'భూత్ బంగ్లా'ను ఒక ప్రత్యేకమైన హారర్ కామెడీ ఫ్రాంచైజీగా తీర్చిదిద్దాలని చిత్రబృందం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. పరేశ్ రావేల్, వామికా గబ్బీ తదితరులు నటిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 2న విడుదల కానుంది.

## ఆశ్చర్యపరిచే పాత్రతో..



'ఓదెల 2'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతోంది తమన్నా. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అశోక్ తేజ తెరకెక్కిస్తున్నారు. సంపత్ నంది టీమ్ వర్క్స్, మధు క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వశిష్ఠ ఎన్.సింహ, హెబ్బా పటేల్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శనివారం తమన్నా పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ఆమె కొత్త లుక్‌ను విడుదల చేశారు. అందులో తను నాగసాధు గెటప్‌లో పుర్రెలపై నడిచొస్తూ ఆసక్తికరంగా కనిపించింది. "ఓదెల రైల్వే స్టేషన్'కు కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమిది. హారర్, ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న యాక్షన్ థ్రిల్లర్‌గా ఉంటుంది. తమన్నా పాత్ర అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: ఎస్.సౌందర్ రాజన్.

# sports స్పోర్ట్స్



## ప్రియమైన అశ్విన్‌కు..

అంతర్జాతీయ క్రికెట్ నుంచి స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆకస్మిక రిటైర్మెంట్‌పై అతడి భార్య ప్రీతి నారాయణన్ భావోద్వేగంతో స్పందించారు. "లవ్ లెటర్ ఫ్రమ్ ఎ ఫ్యాన్ గర్ల్" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టారు. "డియర్ అశ్విన్, కిట్ బ్యాగ్‌ను ఎలా సర్దాలో తెలియని స్థితి నుంచి.. ప్రపంచ వ్యాప్తంగా నీతో స్టేడియాలకు రావడం, నిన్ను ప్రోత్సహించడం, నీ ఆట చూడడం, నీ నుంచి నేర్చుకోవడం వరకు ఈ ప్రయాణం అద్భుతంగా సాగింది. నీవు పరిచయం చేసిన ప్రపంచం.. నేను ఇష్టపడిన ఆటను అతి సమీపం నుంచి వీక్షించి, ఆస్వాదించే గొప్ప అవకాశాన్ని కలిగించింది. క్లిష్టపరిస్థితుల నుంచి గట్టెక్కడానికి ఎంత శ్రమ, క్రమశిక్షణ అవసరమో కూడా చూపించింది. కొన్నిసార్లు అది కూడా సరిపోదు. ప్రణాళికలలో భాగం కావడానికి కూడా నువ్వు ఇలాంటివెన్నో చేయాల్సిరావడం గురించి మనం మాట్లాడుకున్నది గుర్తుంది" అని ప్రీతి రాసుకొచ్చారు. "ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపర్చుకోకపోతే, వాటిని అమలులో పెట్టలేకపోతే అవార్డులు, అత్యుత్తమ గణాంకాలు, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌లు, ప్రశంసలతో ఉపయోగం లేదు. కొన్ని సార్లు ఎంత చేసినా సరిపోదు" అని ఆమె పేర్కొన్నారు. "నువ్వు అంతర్జాతీయ కెరీర్‌ను ముగించిన సందర్భంగా ఒక్కటే చెప్పాలనుకుంటున్నా.. అంతా బాగుంది. అంతా బాగుండబోతోంది. ఇక నీకు నచ్చినట్లు జీవించు. కొంచెం ఎక్కువ తింటే నష్టం లేదు. కుటుంబం కోసం సమయాన్ని వెచ్చించు. ఏం చేయకుండా ఉండడానికి కూడా ప్రయత్నించు. రోజంతా మీమ్స్ పంచు. కొత్త బౌలింగ్ వేరియేషన్‌ను కనిపెట్టు" అని ప్రీతి చెప్పారు.



## పెళ్లి సందడి షురూ

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు పెళ్లి సందడి మొదలైంది. పోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దత్త సాయితో ఆమె వివాహం ఆదివారం ఉదయ్‌పుర్‌లోని రఫల్స్ హోటల్లో జరగబోతోంది. పెళ్లికి 140 మంది అతిథులు మాత్రమే హాజరు కాబోతున్నారని వారి కోసం.. హోటల్లో 100 గదులు బుక్ చేసినట్లు సమాచారం. పెళ్లి వేడుకల్లో భాగంగా శనివారం మెహందీ, సంగీత్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పెళ్లికి క్రీడా, రాజకీయ, సినిమా రంగాల నుంచి ప్రముఖులు హాజరయ్యే అవకాశముంది. ఇందుకోసం రాజస్థాన్ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. దక్షిణ భారత్ సంప్రదాయం ప్రకారం జరిగే ఈ వివాహానికి వచ్చే అతిథులకు రాజస్థాన్ రాచరిక మర్యాదలతో పాటు ప్రత్యేక వంటకాల రుచి చూపనున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో రిసెప్షన్ జరగనుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in